# ఓమ్
# శ్రీ భగవద్గీతాగానము
# బుఱ్ఱకథ



**తిరుమల తిరుపతి దేవస్థానం వారి**

**ఆర్థిక సహాయంతో ఈగ్రంథము ముద్రింపబడినది**


రచయిత

శ్రీ నామాల కుప్పయ్య, (బి.ఎ.)

# ఓమ్
# శ్రీభగవద్గీతాగానము
# బుఱ్ఱకథ



రచయిత:
శ్రీ వామాల కుప్పయ్య, (బి.ఎ.)

ప్రకాశకులు
శ్రీబాలాజీ పబ్లికేషన్స్
సోమనందాపురం, పెనుమూరు మండలం
చిత్తూరు జిల్లా (ఆం.ప్ర)
పిన్. 517 126

మూల్యము రూ. 15/-

# ఓమ్

# శ్రీభగవద్గీతాగానము

## బుఱ్ఱకథ


రచయిత : శ్రీనామాల కుప్పయ్య

ప్రథమ ముద్రణ: 2000

ప్రతులు : 1000



సర్వ హక్కులు : శ్రీమతి సుబ్బరత్నమ్మ
W/o. శ్రీ యన్.కుప్పయ్య



**D.T.P.** G.V.Rao, B.Com.,

**Printers:** **Sujatha Offset Printing & Binding Works,**
**18-769, Church Street,**
**Chittoor - 517 001.**
**Ph:28223**



SRI VE...
CEN...
Acc. No. 43554




మూల్యము : **రూ. 15/-**

ప్రతులకు : యన్. కుప్పయ్య
S/o. చిన్నమ రెడ్డి
సోమనందాపురం, ఉగ్రాణంపల్లె పోస్టు,
పెనుమూరు మండలం,
చిత్తూరు జిల్లా (ఆం.ప్ర)
పిన్‌కోడ్: 517 126

ఓమ్

# శ్రీభగవద్గీతాగానము

## బుర్రకథ



తిరుమల తిరుపతి దేవస్థానం వారి

ఆర్థిక సహాయంతో ఈగ్రంధము ముద్రింపబడినది

ROC No.Edit 6/698/99, dated 10-8-99

రచయిత:

శ్రీ నామాల కుప్పయ్య, (బి.ఎ)

ఈ గ్రంథమును
శ్రీతిరుమల తిరుపతి వెంకటేశ్వర
స్వామి వారి పాదపద్మములకు
సమర్పించుచున్నాను.

ఇట్లు
నామాల కుప్పయ్య



SRI PADMAVATHI AMMAVARU

# ముందుమాట



పరిశుద్ధాత్మ స్వరూపులగు ప్రియమైన
ఆత్మ బంధువులారా

ప్రపంచములోని కోట్లజీవరాశులలో మానవ జన్మము చాలా పవిత్రమైనది. ఈజన్మమున ఈశరీరమును భగవత్ కైంకర్యమునకే వినియోగము చేయవలయును. భగవంతుని పూజించుట, ధ్యానించుట భగవంతుని లీలలు కొనియాడుట, సజ్జన సాంగత్యము, సద్గ్రంథపఠనము, మహర్షుల ఉపదేశము వలన మనము జ్ఞానము పొందవచ్చును.

ఆకాశమునుండి వర్ష బిందువులు చెరువులు, వాగులు, నదుల రూపములలో ప్రవహించినను తుదకు సముద్రమును చేరునటుల ఎవ్వరెవ్వరు ఏయేకోర్కెలతో ఏయేదేవుని పూజించినను, ధ్యానించినను ఒక్కపరమాత్ముని మాత్రమే చేరుదురు. నావ సహాయముతో సముద్రమును దాటునటుల శ్రీభగవద్గీతను ఆశ్రయించిన సంసార సముద్రమును సులభముగా దాటగలము. శ్రీభగవద్గీతను ఏరూపముతో చదివినను, పాడినను, వినినను ఆపరమాత్మ సాన్నిధ్యము చేరగలము.

మేము 1983వ సంవత్సరము నుండి శ్రీవినాయక వ్రతముతో అనేక గ్రామాలలో , పట్టణాలలో, ఆశ్రమాలలో శ్రీభగవద్గీతను బుర్రకథగా చెప్పుచుంటిమి. అనేకమంది ప్రజలు బుర్రకథ పుస్తకములు కావలయునని అడుగుచుండిరి. శ్రీభగవద్గీత శ్లోకములలో తాత్పర్య సారాంశమును బుర్రకథగా పాటరూపములో వ్రాసి శ్రీతిరుమల తిరుపతి దేవస్థానం వారికి ఆర్థిక సహాయముకొరకు సమర్పించినాను. దయతో వారు శ్రీభగవద్గీతా గానమును బుర్రకథగా ముద్రించుటకు ఆర్థిక సహాయము చేసినారు. వారికి నాహృదయపూర్వక వందనములు సమర్పించుచున్నాను. మా గురువుగారైన శ్రీమేల్పాడిరాఘవాచారిగారుఈగ్రంథముద్రణకు తమసహాయసహకారములు అందించినారు వారి పాదపద్మములకు వందనములు సమర్పించుచున్నాను. మాగురువుగారైన శ్రీరామకృష్ణానందస్వాములవారికి, శ్రీఅంజనేయులు నాయుడుగారికి, శ్రీవెంకటేశ్వరరావు(మేనేజరు, సుజాతా ఆఫ్‌సెట్, చిత్తూరు) వారికి నాహృదయపూర్వక వందనములు.

రచయిత:

## సందేశము

శ్రీమేల్పాడి రాఘవాచారి
వాస్తురాఘవీయం గ్రంధకర్త
పెనుమూరు.



అనంతకోటి జీవరాశులలో మానవజన్మ బహు దుర్లభము. మానవ జన్మయొక్క పరమార్థము పరమాత్మునిలో ఐక్యము కావడమే. అట్లు భగవంతునిలో ఐక్యము కావడానికి మానవుడు ఏయేవిధంగా నడుచుకోవాలి! ఏయేమార్గాలలో ముక్తిని పొందవచ్చునో పరమాత్ముడే స్వయంగా మానవజన్మ ఎత్తి కౌరవ పాండవ సేనావాహినుల మధ్య నిలబడి అర్జునునకు జ్ఞానోపదేశం చేశాడు. ఆభగవంతుని దివ్యోపదేశమే భగవద్గీత. అట్టి భగవద్గీతను చదివి, విని అర్థం చేసుకొని ఆచరించడమే మానవులైన మనఅందరి ప్రధమ కర్తవ్యము.

తమకర్తవ్యమును మరచి సంసార వ్యామోహములో మునిగి ప్రవర్తించు ప్రజలకు ఎందరో సాదు, సన్యాసులు, భక్తులు ఉపన్యాసములు కథలు, బుర్రకథల ద్వారా ప్రజలకు గుర్తు చేస్తూఉంటారు.

భగవద్గీత బుర్రకథ రూపములో రచింపబడినది. ఈగ్రంధము రచన చేయడం కఠినమైన కార్యము. కథలు. చరిత్ర లేని కేవలం వేదాంతమును ప్రజలకు అర్థమగు రీతిలో ప్రజల మధ్య నిలబడి గీతాగానము చేసి మెప్పించడం కఠినతరమైన కార్యము. అట్టి పనిని ఈ గ్రంధ రచయిత శ్రీకుప్పయ్యగారు భగవద్గీతలోని 18 అధ్యాయములను వివరంగా బుర్రకథ రూపంలో రచించడమే కాకుండా, కథకులుగా నిలబడి పాడి, ప్రజలను మెప్పించు చున్నారంటే ఇది ఎంతో గొప్ప కార్యము. అందుకు శ్రీ కుప్పయ్యగారు ప్రశంసనీయులు. ప్రజల హితముగోరి భగవద్గీతను ప్రచారముచేయు శ్రీకుప్పయ్యగారి జీవితము ధన్యమైనది.


బుర్రకథ రచన చాలా చక్కగా సులభమైన భాషలో వ్రాయబడినది. రచయిత కార్యదీక్షాపరుడు. సంసార బాధ్యతలను, ఉద్యోగమును, వ్యవసాయమును చక్కగా నిర్వర్తించుచూ రచన సాగించి సాంఘిక బాధ్యతను కూడా నిర్వర్తించుకొనినాడు. గ్రంధముద్రణకు తనకు భారమైన అర్థిక సహాయమును తిరుమల తిరుపతి దేవస్థానములు సమకూర్చడం ద్వారా ముద్రణ చేయగలిగారు.

రచయత శ్రీకుప్పయ్యగారు సాధుస్వభావి. నీతి, నియమములు కలవాడు. ఆదర్శ ప్రవర్తనకలవాడు. పలుపర్యాయములు భగవద్గీతను పాడినవాడు. ఇంకనూ పాడవలెననే అభిలాష కలవాడు. కాబట్టి భగవంతుని మాటలుగా ప్రజలకు బుర్రకథలో ఏమిచెబుతున్నాడో ఆమార్గాన్ని తనజీవితంలో ఆచరిస్తున్న ఉత్తముడు.

భగవంతుడు ఇతనికి జ్ఞానమును ప్రసాదించి ఇతనిద్వారా ప్రజలకు మేలు చేకూర్చాలని శ్రీకృష్ణపరమాత్మను ప్రార్థిస్తున్నాను.

5-4-2000     ఇట్లు
విక్రమ ఉగాది     మేల్పాడి రాఘవాచారి

# సందేశము



శ్రీ అంజనేయులు నాయుడు,
శ్రీవీరబ్రహ్మంగారి జీవితచరిత్ర బుర్రకథ దాసు
గుంటూరు గ్రామం, పెనుమూరు మండలం.

పరిశుద్ధాత్మ స్వరూపులారా!

మేము, శ్రీవీరబ్రహ్మంగారి జీవిత చరిత్రను బుర్రకథగా సుమారు 30సం॥లుగా చెప్పుచుంటిమి. మావద్ద శ్రీకుప్పయ్య, శ్రీలోకనాథం, శ్రీఎత్తిరాజులు ముగ్గురు బుర్రకథ పాడే విధానము నేర్చుకున్నారు. ఎన్నోకథలు చెప్పవచ్చును కానీ, భగవద్గీతను బుర్రకథగా చెప్పడం చాలా కష్టతరమైనది. మాశిష్యులైన శ్రీకుప్పయ్యగారు అవలీలగా భగవద్గీతను శ్రోతలకు విపులముగా వివరించుటలో అతని వాక్చాతుర్యమునకు నేను చాలా సంతోషపడుచున్నాను. శ్రీకుప్పయ్యగారు శ్రీకృష్ణుడిగాను వంతలు పాడు యమ్. లోకనాథం అర్జునుని పాత్రను, శ్రీఎత్తిరాజులు హాస్యనటునిపాత్రను ధరింతురు.

మాశిష్యుడు శ్రీకుప్పయ్య సామాన్య రైతుకుటుంబంలో పుట్టినారు వారి పెద్దతండ్రిగారైన అబ్బాయిరెడ్డిగారు కుప్పయ్యగారిచే చిన్ననాటినుండి శ్రీభగవద్గీత వచనకావ్యమును చదివించినారు. శ్రీకుప్పయ్యగారి తొలిగురువు వారి పెద్దతండ్రి అబ్బాయిగారు, పెద్దమ్మ శ్రీమతి బక్కమ్మగారు. శ్రీకుప్పయ్యగారి తల్లి శ్రీమతి చిన్నక్క, తండ్రి శ్రీచిన్నమరెడ్డిగారు, సోదరుడు అర్జున రెడ్డిగారు, కుప్పయ్యగారి భార్య శ్రీమతి సుబ్బరత్నమ్మ , బావమరిది గోవిందరాము కుటుంబ సభ్యులు. వీరందరూ శ్రీకుప్పయ్యగారిని అధ్యాత్మిక రంగంలో ప్రోత్సహించి జ్ఞానవృద్ధి కలుగచేసినారు. మాశిష్యులైన శ్రీకుప్పయ్యకు ఇంకా ఎంతో అధ్యాత్మిక జ్ఞానవృద్ధి కల్గుగవలెనని శ్రీకృష్ణపరమాత్మను ప్రార్థించుచున్నాను

శ్రీకుప్పయ్యగారు వ్రాసిన శ్రీభగవద్గీతా గానము బుర్రకథ గ్రామీణ ప్రజలకు సైతము సులభముగా అర్థమగును. ప్రతి అధ్యాయములోని విషయములన్నియు బుర్రకథ పాటరూపములో ఈగ్రంథములో వ్రాసియున్నారు. భగవద్గీత శ్లోకములు తాత్పర్య సారాంశము మొత్తము భగవద్గీతా గానముగా బుర్రకథ రూపములో రచించినారు. వీరినుంచి ఇంకా ఎన్నో అధ్యాత్మిక గ్రంథాలు వెలువడాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

ఇట్లు
శ్రీ అంజనేయులు నాయుడు



## శ్రీశ్రీ శ్రీరామకృష్ణానందస్వామి

శ్రీరామకృష్ణ సేవాశ్రమం స్థాపకులు - అధ్యక్షులు

పాలకల యల్లంపలి, కొత్తూరు పోస్ట్

ఐరాల మండలం, చిత్తూరు జిల్లా

గీతా గీతా అనగా సర్వమును త్యజించి భగవత్సాక్షారము పొందమని అర్థమని శ్రీభగవాన్ రామకృష్ణ పరమహంస కలియుగ జగద్గురువులు చెప్పియున్నారు. గీతలో శ్రీకృష్ణ పరమాత్మ అర్జునునికి చెప్పినవి మాటలుకావు. జ్ఞాన కళికలు. జీవిత ధర్మమంతయు ఒక్క క్షణములో అచ్చట తెలుప బడెను ఉపనిషత్తుల తోటలోనుండి ఆధ్యాత్మిక సత్యములను ఏర్చి, కూర్చిన పుష్పమాల భగవద్గీత. గీతకు మించిన గ్రంధము ఇదివరకు లేదు, ఇకముందు ఉండబోదు. నభూతో నభవిష్యతి అనిపూజ్యశ్రీ వివేకానందస్వాముల వారు చెప్పియున్నారు.శారీర వృద్ధికి తల్లిపాలు ఎంతగాఉపయోగపడినవో నాబుద్ధి వికాసమునకు భగవద్గీత అంతకన్నా ఎక్కువగా ఉపయోగపడినది అని శ్రీవినోబాబా గారు చెప్పియున్నారు

గ్రంధరచయిత శ్రీకుప్పయ్యగారు శ్రీకృష్ణుని పాత్రను, యమ్ లోకనాధం అర్జునుని పాత్రగాను, ఎత్తిరాజులు హాస్యనటుడుగా ఎన్నోపర్యాయములు శ్రీరామకృష్ణ సేవాశ్రమము, పాలకల యల్లంపల్లి నందు గీతాజ్ఞాన యజ్ఞములు జరువు సమయమందు శ్రీభగవద్గీతను బుర్రకథగా ప్రజలకు చక్కగా వివరించి చెప్పినారు ఈభగవద్గీతా గానము బుర్రకథ గ్రంథమును శ్రీకుప్పయ్యగారు చక్కగా గ్రామీణ ప్రజలకు అర్థమగురీతిలో వ్రాసియున్నారు వారికి ఇంకా ఆధ్యత్మిక జ్ఞానవృద్ధి కలుగవలయునని దీవించుచున్నాను

## విషయసూచిక:


| | | |
|---|---|---|
| 1. | ప్రార్థన | I |
| 2. | ఉపోద్ఘాతము | II |
| 3. | అర్జున విషాదయోగము | 1 |
| 4. | సాంఖ్యయోగము | 6 |
| 5. | కర్మ యోగము | 12 |
| 6. | జ్ఞాన యోగము | 16 |
| 7. | కర్మ సన్యాసయోగము | 20 |
| 8. | ఆత్మ సంయమ యోగము | 22 |
| 9. | విజ్ఞాన యోగము | 25 |
| 10. | అక్షర పరబ్రహ్మ యోగము | 27 |
| 11. | రాజవిద్యా రాజగుహ్య యోగము | 30 |
| 12. | విభూతి యోగము | 32 |
| 13. | విశ్వరూప సందర్శన యోగము | 34 |
| 14. | భక్తి యోగము | 37 |
| 15. | క్షేత్రక్షేత్రజ్ఞ విభాగ యోగము | 40 |
| 16. | గుణత్రయ విభాగయోగము | 42 |
| 17. | పురుషోత్తమ ప్రాప్తియోగము | 44 |
| 18. | దైవాసుర సంపద్విభాగ యోగము | 46 |
| 19. | శ్రద్ధాత్రయ విభాగ యోగము | 48 |
| 20. | మోక్షసన్యాస యోగము | 51 |
| 21. | శ్రీగీతా మహాత్మ్యము | 59 |
| 22. | శాంతి మంత్రములు | 61 |
| 23. | మంగళహారతి | 62 |


శుభం



# ఓమ్

శ్రీవిఘ్నేశ్వర పరబ్రహ్మణే నమ:

## కథకులకు మనవి:-

బుర్రకథ పాడునప్పుడు ఒక కథకుడు ఇద్దరు వంతవాళ్ళు ఉండెదరు. కథకుడు కథను వంతవాండ్రు క్రింద విధముగా తాళము ననుసరించి చరణమును పాడెదరు.

**కథకుడు ప్రజలతో సంబోధించునప్పుడు**

1. వినరాభారత వీరాసోదరా వీనుల విందగను

**సంజయుడు దృతరాష్ట్రునితో సంబోధించునప్పుడు**

2. రాజరాజ మహారాజా కౌరవరాజా వినుమయ్యా

**శ్రీకృష్ణుడు అర్జునునికి బోధించునప్పుడు**

3. తందాన తానా

**అర్జునుడు శ్రీకృష్ణునితో తన మానసికవ్యధను తెలుపునప్పుడు**

4. రామరామ శ్రీరామా రఘురామా

# ఓమ్
# శ్రీవిఘ్నేశ్వర వరబ్రహ్మణే నమ:
## ప్రార్థన

ఓమ్॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్।
ప్రసన్న వదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాన్తయే॥

ఓమ్॥ గురుర్బ్రహ్మ గురుర్విష్ణు గురుర్దేవోమహేశ్వర:।
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవే నమ:॥

ఓమ్॥ అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్।
తత్పదం దర్శితం యేన తస్మై శ్రీగురవేనమ:॥

ఓమ్॥ కృష్ణం కమల పత్రాక్షం పుణ్యశ్రవణ కీర్తనమ్।
వాసుదేవం జగద్యోనిం నౌమి నారాయణం హరిమ్॥

ఓమ్॥ వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే।
నమో వైబ్రహ్మ నిధయే వాసిష్ఠాయ నమోనమ:॥

ఓమ్॥ నారాయణం నమస్కృత్య నరంచైవ నరోత్తమమ్।
దేవీం సరస్వతీం వ్యాసం తతో జయం ధీరయేత్॥

ఓమ్॥ శేషాద్రి శిఖర రత్నం త్రిభువన దురితాంధకార మార్తాండం।
భక్తజన పారిజాతాం వందే శ్రీవేంకటేశ మఖిలేశమ్॥

గురువుల కెల్లను కోటి దండముల్
తల్లి తండ్రులకేను తగ మ్రొక్కులిత్తు
సభవారి కెల్లను వందనము లర్పింతు
మముదీవింపుడటంచు ప్రణుతిజేతు॥

ఓమ్

శ్రీకృష్ణపర బ్రహ్మణేనమః

# శ్రీ భగవద్గీతా గానము (బుఱ్ఱకథ)

-:పాట:-

ఓమ్॥ వందనంబు ఓవిఘ్ననాయక వందనంబు నీకూ
చదువులమ్మకు సాష్టాంగంబుగా వందనంబుజేసి
శ్రీకృష్ణం వందే జగద్గురువును భక్తితోడదలచి
మహాఋషుల వ్యాసుల వారికి వందనంబు జేసి
పుణ్యమాతకు భారతమాతకు జేజేలనుడయ్యా
గోవిందాయని, గోవిందాయని గోకుల వాసుని పిలవండి।

**॥ హాస్యనటుని మాటలు ॥**

అగరా సోదరా! అగు జేజేలు అంటున్నావు, గోవిందా అంటున్నావు నీవు జెప్ప బోవు కథ ఏమిటి? దానిపేరు చెప్పు వినాలని ఉంది.

**॥ కథకుడు ॥** - పాట -

వినరా భారతవీరా సోదరా! వీనులవిందుగను
భగవద్గీతగానము జేసిన ముక్తినొసగునయ్యా
భక్తజనావని బంధ విమోచని భగవద్గీతయ్యా
శాంతి విధాయిని సత్యప్రధాయిని భగవద్గీతయ్యా
భగవద్గీత ధ్యాన విహారము భక్తిగొల్పునయ్యా
భవభయహారిణి బంద విమోచని భగవద్గీతయ్యా
వేదసారమై విశ్వమంతటా వెలుగుచుండునయ్యా
భగవంతుడు గానము చేసిన భగవద్గీతయ్యా

**హాస్యనటుని మాటలు॥** అగువయ్యా! అగు, భగవద్గీతను ఎవరు ఎవరికి ఎప్పుడు, ఎందుకు చెప్పినారో తెలియజేయుము.

**పాట॥** పార్థుని నెపమున మురళీకృష్ణుడు గానము చేసిన భగవద్గీతయ్యా
గీతాగానము జ్ఞానజ్యోతియై జగమున వెలుగొందె
సర్వోపనిషత్తుల సారము గీతా సర్వలోకముల పావన గీతా
జనన మరణములు బాపెడి గీతా జగజ్జననీ గీతామాతా
సర్వశాస్త్రములు సర్వవేదములు భగవద్గీతయ్యా
భారతామృతము గీతాగంగా భారతీయ వినుమా
అమృత వర్షిణీ ఆదిదేవుడు అర్జునునకు చెప్పె

**కథకుని మాటలు॥**
శ్రీకృష్ణపరమాత్మ అర్జునునకు బోధించిన సర్వ ఉపనిషత్తుల సారం వేదముల సారమే శ్రీభగవద్గీత

**హా॥ మా॥** పాండవులలో అర్జునునకు మాత్రం భగవద్గీతను ఎందుకు బోధించాడో వివరముగా తెలియజేయుము.

**క॥ మా॥** ధృతరాష్ట్రుని కుమారులు కౌరవులు పాండురాజు కుమారులు పాండవులు. చిన్నతనమునుండియు వీరిమద్య చిచ్చులు పెరిగి పాండవులను కౌరవులు అనేక హింసలు పెట్టినారు. మాయాజూదముచే పాండవుల రాజ్యమును కౌరవులు వశపరుచుకొన్నారు. పదిరెండు సంవత్సరములు అరణ్యవాసము, ఒక సంవత్సరము అజ్ఞాతవాసము గడిపిన తరువాత మీరాజ్యము మీకు ఇచ్చెదమని అరణ్యములకు పంపినారు. శ్రీకృష్ణ పరమాత్మ దయవలన పాండవులు పదిరెండు సంవత్సరములు అరణ్యవాసము సునాయాసముగా గడిపినారు. ఒక్క సంవత్సరము అజ్ఞాతవాసముకై విరాటభూపాలుని ఇంట మారువేషములతో కాలము గడిపినారు. ధర్మము ప్రకారము శ్రీకృష్ణ పరమాత్మను కౌరవుల వద్దకు రాయబారము పంపినారు. పరమాత్మ మాటలు దుర్యోధనుడు లెక్కచేయక సూది మోపినంత భూమినికూడా పాండవులకు ఇవ్వనని యుద్ధమునకు పాండవులను సన్నిద్ధులు కమ్మని అనేక దుర్భాషలాడినాడు. పాండవులు విధిలేని పరిస్థితులలో ధర్మయుద్ధమునకు సంసిద్ధులైనారు.

హా॥ మా॥ ఆగవయ్యా అగు, పాండవులు అయిదు మంది కౌరవులు నూరుమంది. పాండవులు కౌరవులను ఎట్లాజయించినారు? వారికి వీరికి ప్రక్కబలాలు ఎవ్వరైనా వచ్చినారా? చెప్పికృతార్థుని చేయుము.
క॥ మా॥ నీవు నన్ను అడిగినట్లే సంజయుని ధృతరాష్ట్రమహారాజు కురుక్షేత్రములో జరిగిన యుద్ధపరిణామములు అడిగినాడు. ధృతరాష్ట్ర ఉవాచ "ధర్మము" అనే పదము తో భగవద్గీత ప్రారంభమవుతుంది. సంజయుడు పరమాత్మ నొసగిన దివ్యదృష్టితో కురుక్షేత్రములో జరుగుయుద్ధ పరిణామములు ధృతరాష్ట్రమహారాజుకు హస్తినాపురమునందు రాజు అంత:పురమునందే యుండి తెలియజేసినాడు. అదియే మనము చెప్పుకొనుచున్న భగవద్గీత. శ్రీభగవద్గీతను శ్రీవ్యాసమహర్షి చెప్పుచుండగా శ్రీగణపతి దేవుడు నిరాటంకముగా వ్రాసినాడు.
శ్రీమద్ మహాభారతం భీష్మపర్వములో 25వ అధ్యాయమునుండి 42వ అధ్యాయము వరకు శ్రీభగవద్గీత వెలసిల్లి యున్నది. సర్వ ఉపనిషత్తుల సారము భగవద్గీత.

**ఓమ్**

పార్థాయ ప్రతి బోధితాం భగవతా నారాయణేనస్వయం।
వ్యాసేనగ్రధితాం పురాణమునినా మధ్యేమహాభారతం॥
అద్వైతామృత వర్షిణీంభగవతీం అష్టాదశాధ్యాయినీం అంబ॥
త్వామనుసందధామి, భగవద్గీతే భవద్వేషిణీమ్॥
నమోస్తుతే వ్యాస! విశాలబుద్ధే! ఫుల్లారవింధాయతా పత్ర నేత్రా।
యేన త్వయా భారతతైలపూర్ణ: ప్రజ్వాలితో జ్ఞానమయ: ప్రదీప:॥
ప్రపన్న పారిజాతాయ తోత్రవేత్రైక పాణయే॥
జ్ఞాన ముద్రాయ కృష్ణాయ గీతామృతోహే నమ:॥
వసు దేవసుతం దేవం కంస చాణూర మర్ధనం।
దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్॥

**ఓమ్ తత్ సత్**

**శ్రీకృష్ణ పరబ్రహ్మణేనమ:**

ఓమ్
శ్రీకృష్ణ పరబ్రహ్మణేనమ:

# మొదటి అధ్యాయము.

## అర్జున విషాద యోగము:-

యోగమనగా కలయిక. జీవాత్మ, పరమాత్మల యొక్క ఐక్యమే యోగమనబడును. ఇట్టి సంయోగము నిష్కామ కర్మలచేగాని, భక్తిచేగాని, ధ్యానముచేగాని, జ్ఞానముచేగాని సిద్ధించగలదు. కనుకనే ఆయామార్గములను సాధనలను అవలంబించునప్పుడు వానిని కర్మయోగమని, భక్తియోగమని, ధ్యానయోగమని, జ్ఞానయోగమని పేర్లుకలిగినవి. ప్రాపంచిక వస్తువుల కొరకు, భోగ భాగ్యములకొరకు, దు:ఖించుట యోగముకాదు. దైవము కొరకు ధర్మము కొరకు, దు:ఖించుట యోగమనిరి.

అర్జునుడు రాజభోగములను తృణప్రాయముగనెంచి, ప్రాపంచిక సుఖములను ఏవగించుకొని ధర్మముకొరకై తీవ్రముగా పరితపించెను. అర్జునకు గల్గిన వైరాగ్యభావన, ధర్మ జిజ్ఞాస జ్ఞానప్రాప్తికి దారితీయునది అగుటచే అర్జునుని విషాదమును ఒకానొక యోగముగా వర్ణింపబడినది. ఈ అధ్యాయమునకు అర్జున విషాదయోగమని పేరు వచ్చినది.

**ధృతరాష్ట్ర ఉవాచ:-**

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవ:।
మామకా: పాండవాశ్చైవ కిమకుర్వత సంజయ॥

**ధృతరాష్ట్ర ఉవాచ:- పాట**

ధర్మభూమియను ధర్మక్షేత్రమున సంజయ వినుమయ్యా
యుద్ధముచేయు యుద్ధవీరుల సంజయ గనుమయ్యా
నాదు నందనుల, పాండునందుల పోరుదెల్పవయ్యా

■ హాస్యము మాటలు■ పవిత్రమైన భగవద్గీత అన్నావు, ధర్మము అన్నావు ధృతరాష్ట్ర ఉవాచతో ఎందుకు ప్రారంభించావు.

కథ■ మాటలు:- ధర్మ శబ్దముతో గీత ప్రారంభమైనది. అది మంగళవాచకము. శ్రీవ్యాసమహర్షి గీతకు మంగళాచరణముగావించినాడు. గీతయొక్క లక్ష్యము, సారాంశము ఈమొదటి పదమునందే భగవంతుడు ధర్మోద్ధరణ కొఱకు లోక మునకు తెలియజేసినాడు. ధృతరాష్ట్రుడనగా రాష్ట్రమును ధరించినవాడు. తనదికాని రాష్ట్రమును తనదని భావించువాడు ధృతరాష్ట్రుడు. ఈప్రపంచము దేహము ఇంద్రియములు, మనస్సు, బుద్ధి, మున్నగు దృశ్యములు. అవి తానుగాదు ఆత్మయొక్కటియే తాను దేహాది దృశ్య పదార్థములుకాదు. అజ్ఞాని తనది కానట్టి దేహాది దృశ్యములు తనదిగా దలంచి దానిపై మమకారము కలిగి అహంభావముతో గూడియున్నవారు ధృతరాష్ట్రులే. గీతాజ్ఞాన శ్రవణముచే అట్టి అజ్ఞానరూప అంధత్వమును రూపుమాపుకొనుట ప్రతివాని యొక్క కర్తవ్యమైయున్నది.

సంజయ ఉవాచ:- పాట

రాజ రాజ మహారాజా కౌరవరాజా వినుమయ్యా
దుర్యోధనుడు ద్రోణులవారితో పల్కుచున్నాడయ్యా
వ్యూహము పన్నిన పాండవసేనను జూచియా గురుదేవునితోడా
ద్రుపదుడు గలడు ధృష్టద్యుమ్నుడు ద్రౌపదేయులయ్యా
అభిమన్యుండు, దృష్టకేతుడు, కుంతిభోజుడయ్యా
మహారథులు, అర్ధరథులు అటుజేరినారూ
మేటి మేటి విలుకాండ్రుజేరిరా మేటినృపులతోడా

■ హాస్యము ■ మాటలు:-
పాండవుల గొప్పతనమును చెప్పుచున్నావు గాని కౌరవులలో గొప్పవారు లేరా?■
కథ■మాటలు:- ఎందుకులేరు ఉన్నారు. వారిని గురించి దుర్యోధనుడు ద్రోణులవారితో ఇట్లు పల్కెను.

॥ పాట ॥ రాజరాజ మహారాజ కౌరవరాజావినుమయ్యా
దుర్యోధనుడు ద్రోణులవారితో పల్కుచున్నాడయ్యా
మహారధికులౌ. భీష్ముడు గలరు మీరు గలరుదేవా
కర్ణుడు,మరియు కృపాచార్యులు భూరిశ్రవుడు గలరు.
యుద్ధమునందు మహారధులు అర్ధరధులు గలరూ
త్యాగము జేసెడి త్యాగశీలురు గురుదేవా మీరూ

**మాటలు॥** గురుదేవా! భీష్మునిచే రక్షితమైన మనసైన్యము అజేయమైనది. భీముని రక్షణలోగల పాండవసైన్యమును సులభముగా గెలవవచ్చును. అన్నిదిశల నుండి భీష్మపితామహులను రక్షింపుడుయని దుర్యోదనుడు ద్రోణులవారితో చెప్పచుండ అమిత ప్రతాపవంతుడు భీష్మపితామహుడు దుర్యోధనుని మనస్సునకు ఆనందము గల్గించుటకు.

**పాట॥** రాజరాజ మహారాజా కౌరవరాజా వినుమయ్యా
సింహమువలె గర్జించిలేచెను గాంగేయుండపుడు
శంతననందనుడు శంఖము పూరించె దిక్కులు మ్రోగంగా
గాంగేయుని శంఖధ్వనియా గాంధారేయులను
తమతమ శంఖములూదిరి బహు దిక్కులు మ్రోగంగా

**॥హా॥మా॥** పాండవులు గమ్మని కూర్చుని చూస్తూవున్నారా!

**॥పాట॥** పాంచజన్యమును పూరించెనురా చక్రధారి వినుమా
దేవదత్తమను శంఖమునూదెను అర్జునుండు బాబు
వాయునందనుడు వాయు వేగముతో పౌండ్రము పూరించే
అనంత విజయము నూదెను బాబు ధర్మరాజు అపుడు
మణిపుష్పక సుఘోషమూదిరి మాద్రీనందనులు
మహారధులు, అతిరధులు శంఖములూదిరి అద్రిచలింపంగా
పాండవవీరుల శంఖారవములతో భూమ్యాకాశములు దద్దరిల్లె

రెండుసైన్యములు యుద్ధము జేయసన్నద్ధులైరీ
రాజరాజ మహారాజా కౌరవరాజా వినుమయ్యా

॥మా॥ ఓ ధృతరాష్ట్రమహారాజా! రణరంగమున ఆయుధములు ప్రయోగింప బోవుచుండగా హనుమ ధ్వజముగల అర్జునుడు యుద్ధసన్నద్ధులైయున్న కౌరవులను జూచి, ధనుస్సు చేబూని శ్రీకృష్ణ పరమాత్మతో

॥అ॥ బావా కృష్ణా!
ఓ వాసుదేవా! వైకుంఠేశ నాదుమాట వినుమా
యుద్ధము జేయుగవచ్చియున్న యాయుద్ధవీరులయ్యా
ఎ యేవీరులు వచ్చియున్నారో జూడవలెను దేవా
రెండుసైన్యముల మద్యనిలుపుమా వాసుదేవ రథము
కౌరవపక్షపు మూకలెల్లను కలయ జూడవలయు

॥మా॥ బావా! కృష్ణా! దుష్టబుద్ధిగల దుర్యోధనునకు యుద్ధమున ప్రియమొనర్చుటకై ఎవరెవ్వరూ వచ్చియున్నారో వారి నెల్ల నే పరికించి జూడవలయును. మాధవా! ఆరెండు సైన్యముల మద్య మన రథము ఒక్క క్షణము ఆగనిమ్ము దేవా!

॥ హా॥ మా ॥ పరమాత్మా అర్జునుని మాటలు విని ఏమిచేశాడు?

**సంజయ ఉవాచ: పాట-**

రాజరాజ మహారాజా కౌరవ రాజా వినుమయ్యా
పార్ధుని మాటలు పరందాముడు ఆలకించెనయ్యా
రెండు సైన్యముల మధ్య రథమును నిలిపినాడు దేవా
పార్థా జూడుము యుద్ధము చేయు యుద్ధవీరులయ్యా
కురు పితామహులు భీష్ములు వారు ద్రోణులు గలరయ్యా
కట్టుగా నిలిచిన కౌరవసైన్యము కవ్వడి జూడుమయ్యా
రాజరాజ మహారాజా కౌరవరాజా వినుమయ్యా

మా॥ అర్జునుడు కౌరవసైన్యములోని తాతలను, తండ్రులను, గురువులను, మేనమామలను, సోదరులను, బంధువర్గాదులను కనుగొని కరుణ గల్గినవాడై శ్రీకృష్ణ పరమాత్మతో యిలా అన్నాడు. బావా కృష్ణా!

■ పాట ■ బావా కృష్ణా! ఓశ్రీకృష్ణా కరుణాంతరంగా వామదేవ వినుమా!
బలముతగ్గినో, దేహమంత మరి వణుకుచున్నదయ్యా
గాండీవంబు జారుచున్నదో బావా గనుమయ్యా
కాలుచున్నది కాయము వేడు విలువగలేవయ్యా
కాంచుచున్నాను అపశకునములు ఆదిదేవవేమా
బంధువులందరి మృతిహొందించి సుఖము బొందలేలా
విజయము వలదు, రాజ్యము వలదు రాజభోగములొద్దు
వీరివిజంపిన రాజభోగములు బావా వలదయ్యా
రాజ్యలోభమున భ్రష్టచిత్తుడై బ్రతుకవేలబావా
గురువులు తాతలు మేనమామలు బావాగలరయ్యా
బావ మరుదులు బంధువులెందరో బావాగలరయ్యా
కౌరవులే నన్ను ఖండన జేసిన మాధవ వినుమయ్యా
మూడులోకాల అదిపత్యము కల్గినను యుద్ధము వలదయ్యా
పాపుల జంపిన పాపము గల్గును పరంధామా వినుమా
బంధువులందరి మృతిబొందించి సుఖము బొందవేలా
కులముజెడిన కులధర్మంబులు కూలిపోవుదేవా
ధర్మము చెడిన అధర్మంబు అభివృద్ధిహొందుబావా
అధర్మంబుచే అబలలు చెడుదురు ఆదిదేవ వినుమా
అబలలు చెడిన జాతిసంకరము సంభవించుదేవా
వర్ణసంకరము కులనాశనము నరకము గల్గించు
పితృదేవతల పితృకర్మలు చేయలేక దేవా
జాతి నశించును జాతిధర్మములు నాశమొందునయ్యా
రాజరాజ మహారాజా కౌరవరాజా వినుమయ్యా
అనుచు అర్జునుడు విషాదంబుచే ఆయుధంబుల అవనిమీదనైచి
విషాదపూరిత మగ్నమానసుడై యూరక కూర్చుండె

ఓమ్ తత్సత్ శ్రీకృష్ణార్పణమస్తు

oooo

ఓమ్ శ్రీకృష్ణపరబ్రహ్మణేనమ:

# 2. సాంఖ్యయోగము

**సాంఖ్యమనగా జ్ఞానము**

ఈ అధ్యాయమునందు ఆత్మస్వరూపము లెస్సగా వర్ణింపబడుటచే మరియు జ్ఞానసంబంధమైన అంశములు మిక్కుటముగా వుండుటచేత దీనిని సాంఖ్యయోగమనిరి.

**॥హా॥మా॥** అర్జునుడు, నేను యుద్ధముచేయనని బాణములు క్రిందవైచెను.అందులకు శ్రీకృష్ణపరమాత్మ ఏమిచెప్పాడు.?

**శ్రీకృష్ణపరమాత్మ:-** **పాట॥** ఇలా అన్నారు.

**విషాదపూరిత అర్జును గాంచి అచ్యుతుండు బలికె**
**ఆర్యులకు అర్హముకానిది అర్జున వినుమయ్యా,**
**నరకదాయకము అపకీర్తినిచ్చు నీచ మార్గమేలా**
**యుద్ధముచేయక, ఈసంకటకాలమున సంకోచమెుద్దు**
**పిరికి పందవని, పారుబోతువని పిలువబడెదవోయి.**
**పేడితనమును పిరికి తనమును పారద్రోలువయ్యా,**
**యుద్ధమునందుజయము పొందిన రాజ్యమేలగలవూ,**
**యుద్ధమునందు మరణముబొందిన వీరస్వర్గము పొందగలవు.**

**॥ మా ॥** అర్జునా! ఈపేడి తనమును విడనాడుము. ఇదినీకు తగదు. ఓశత్రుమర్ధనా! తుచ్ఛమగుమనో దౌర్భల్యమును వదిలి యుద్ధమునకు లెమ్ము.

**॥హా॥మా॥** పరమాత్మయుద్ధానికి లెమ్ము అనగానే అర్జునుడు యుద్ధానికి వెళ్ళాడా?

**॥క॥మా॥** లేదు,పరమాత్మతో అర్జునుడు తనమానసిక వ్యధను తెలియజేసి నివారణోపాయమును అర్థించుచున్నాడు.

**అర్జునుడు బావా కృష్ణా!** **పాట॥**

తాతల గురువుల ఎదురుగా నిలబడి బాణమేయగలనా!
పూజ్యుల జంపను భిక్షభుజింతును ఆదిదేవా నేనూ!
పూజ్యుల జంపిన అర్థభోగములు ఆదిదేవా వలదు
యుద్ధముచేయుట మంచిదో కాదో మదికి తెలియలేదూ!
యుద్ధమునందు ఎవరు జయింతురో చెప్పలేము దేవా।
ధర్మనిశ్చయము తెలియకుంటిని అది దేవానేను
నీదు శిష్యుడను శరణు వేడితి నీరజాక్షనిన్ను
శరణాగతునికి హితమును దెల్పుము హృషీకేశ నీవూ।

**కథకుని మాటలు॥** నీవు గురువు నేను నీకు శిష్యుడు. నేను శరణువేడుతున్నాను. నాకు ధర్మమార్గము తెలియజేయుము అన్న అర్జునునకు శ్రీకృష్ణపరమాత్మ ఆత్మస్వరూపము, ఆత్మజ్ఞానము తెలియజేస్తున్నాడు.

**శ్రీభగవానువాచ॥** **॥పాట॥**

పగవనివార్తకై వగచు చుంటివి అజ్ఞానముతోడ
పలుకు చుంటివి పండితవాక్యములు పార్థానీవయ్యా
దేహిదేహము భేదము తెలిసి ధన్యులయినవారు
చచ్చినవారికై పుట్టినవారికై శోకమొంద రెపుడు
పండితులెప్పుడు మోహమొందరు పాండుపుత్ర వినుమా
నేనును నీవును వీరు అందరూ శాశ్వతులే పార్థా
శాశ్వతంబుగా నుందుము జగతిలో సవ్యసాచిగనుమా!
జీవికి గల్గును నాల్గువస్థలు అర్జున వినుమయ్యా
దేహ యాత్రలో బాల్య,యౌవ్వన వార్థక్యంబులుకల్గుచుందుపార్థా
మరణాంతరము దేహాంతర ప్రాప్తి ఇంద్రనుతగలుగు
పావుదేహంబు పోకమానదు పార్థావినుమయ్యా
జన్మమెత్తిన ప్రతిశరీరికి చావుతప్పదయ్యా
సుఖదు:ఖంబులు స్థిరముగాదు సమానంబుగా చూడు

॥మాటలు॥ పరమాత్మ దేహాన్ని గురించి సుఖదు:ఖాలను గురించి తెలియజేస్తూ ఆత్మను గురించి తెలియజేస్తున్నాడు.

॥పాట॥ ఆత్మ విశ్వమంతటా వ్యాపించియున్నది అర్జున వినుమయ్యా
ఆత్మ చావదు చావబోదని శ్రద్ధగా వినుమయ్యా,
ఆత్మకు అనేక దేహాలు మారుచుండునయ్యా
ఆత్మ నాశరహితము అప్రమేయము అర్జునవినుమయ్యా
ఆత్మను నశింపజేయుట సాధ్యముగాదు అర్జున వినుమయ్యా
ఆత్మ ఖండింపబడదు, ఎండదు, నానదు, కాలదు వినుమయ్యా
ఆత్మనిత్యము సర్వవ్యాపకము సవ్యసాచిగనుమా
ఆత్మ మనస్సు కందదు, వికారాలకు లోనుగాదు పార్థా
ఆత్మ ఇంద్రియాలకు అంతుచిక్కదు అర్జున వినుమయ్యా
శరీర దృష్టిచే మోహము గల్గును సవ్యసాచి వినుమా
ఆత్మ దృష్టిచే జ్ఞానము గల్గును అర్జున వినుమయ్యా

॥మా॥ అర్జునా! మానవుడు చిరిగిన వస్త్రాలు వదిలి నూతన వస్త్రాలు ధరించు లాగు జీవుడు శిధిల దేహాలు వదిలి, క్రొత్త దేహాలు దాల్చును. పుట్టినవాడు గిట్టుట సత్యము. గిట్టినవాడు పుట్టుట సత్యము. ఆత్మనాశరహితము అప్రమేయము సర్వవ్యాపకము ఆత్మజ్ఞానివిగమ్ము అర్జునా!
అర్జునా! ఈఆత్మను ఒకానొకడు చోద్యముగా చూచుచున్నాడు. మరియొకడు చోద్యముగా చెప్పుచున్నాడు. వేరొకడు చోద్యముగా వినుచున్నాడు. వినినను కూడ ఈఆత్మను ఏఒక్కడును తెలిసికొనుటలేదు.
అర్జునా! నీక్షత్రియ ధర్మము ననుసరించి యుద్ధము చేయవలయును. యుద్ధము చేయక మానినచో చెప్పెద వినుము.

॥పాట॥ క్షత్రియవీరులు నిన్నుచులకనగా జూతురోయి పార్థా
నీదు పరాక్రమము నిందింతురు నీదు సాటివారూ
అంతకన్నా మరి దు:ఖములేదు అర్జున వినుమయ్యా
ధర్మయుద్ధమున ఇహపరమ్ములు పార్థాగల్గునయ్యా
యుద్ధమునందు జయము కల్గిన రాజ్యమేల గలవు
యుద్ధమునందు హతుడైన మరి స్వర్గము బొందగలవు
జయాపజయములు సమబుద్ధిగలిగి యుద్ధము జేయుము

॥హో॥ మా॥ అమ్మయ్యో పరమాత్మ అర్జునకు జెప్పినట్లు - నాబంధువులు నన్ను హేళనచేస్తారు, నన్యాసివని భక్తుడని అందుకే పరమాత్మ ఆత్మజ్ఞానమును జెపుతూ భక్తులను ఉత్తేజ పరిచాడు. సరే యింతకు అర్జునితో పరమాత్మయేమన్నాడు.

॥క. మా॥ అర్జునికి శ్రీకృష్ణపరమాత్మ నిష్కామ కర్మయోగం గురించి తెలియచేయు చున్నాడు.

శ్రీకృష్ణుడు

॥పాట॥ సాంఖ్య యోగమును నీకు జెప్పితి సవ్యసాచి గనుమా
కర్మబంధములు అంటనియోగము అర్జున జెప్పెదనూ.
కర్మయోగము దోషముగాదు వ్యర్థము గాదయ్యా
స్వర్గాపేక్షా విషయవాంచలు సవ్యసాచివద్దు
చావుపుట్టుక సంసారాదుల సంకెళ్ళను వీడు
సుఖదు: ఖములు స్థిరముగాదయా సవ్యసాచివినుమా
సుఖము గల్గిన ఆత్మ సుఖమును మరువకయ్యా పార్థా
యోగము తోడ బుద్ధిని నిలిపి ఆత్మ దృష్టిగనుమా
అవివేకులు అశ్రద్ధగలిగి స్వర్గవాంఛలు తోడ
కోరికతోడ భోగక్రియలు కవ్వడి చేయుదురు
యిట్టివారికి నిశ్చయబుద్ధి నెలకొన లేదయ్యా
గుణాతీతుడు ద్వంద్వరహితుడు చింతలేనివాడు
కర్మలు జేయుము సాత్త్విక కర్మలు సవ్యసాచినీవూ

కర్మఫలములపై జోక్యము వలదయ్యా
యోగముచేత నీదు మనస్సును బాగు చేసుకొమ్ము
సుఖభోగాలకు అజ్ఞానులు ఆత్రపడుదురయ్యా
సమత్వ బుద్ధితో కర్మబంధములు కప్పడివదులయ్యా
మనస్సు నిలకడలేనిచోటను నిశ్చలంబు లేదూ
నిలకడలేని బుద్ధికేమియు గోచరింపదయ్యా
నీదు బుద్ధియు చలనము లేక స్థిరమైన వేళా
జ్ఞానబుద్ధికి నిప్పది నిమనది గోచరించు పార్థా
పార్థా! నీవూ స్థిత ప్రజ్ఞుడవు నవ్యసాచి గనుమా

అర్జునుడు: బావా! స్థిత ప్రజ్ఞుడు అనగానేమి? అతనిలక్షణాలు అతడు వ్యవహరించు విధానమును తెలియజేయుము?

శ్రీభగవానువాచ:- పాట

అర్జునా:- 1) మనస్సున కలిగెడు సర్వకామములు సవ్యసాచివదులు
ఆత్మయందే తానంతనిల్లుమా సత్పురుషుడయ్యా
2) దు:ఖములందు కలతజెందడు కప్పడి నినుమయ్యా
అబ్బ సుఖమునకు ఉబ్బిపోడయా అర్జున నినుమయ్యా
3) శుభా శుభంబులుకు సంతసించడు ద్వేషము పొందడయ్యా
అభిమానంబును ఆశను మంచడు స్థిరబుద్ధివాడు
4) ఇంద్రియాలను వశము జేసుకొని విషయంబులకు యోగిలొంగడయ్యా
తాబేలవలె అవయవంబులు లోపల జేర్చునయ్యా
5) నిరాహారికి శబ్దాది విషయాల లోలత తగ్గునయ్యా
కోరికలన్నియు ఆత్మజ్ఞానముచే అంతమగును పార్థా
6) ఇంద్రియంబులు శక్తిగల్గినవి అర్జున నినుమయ్యా
జ్ఞానివైన, మరియోగివైననూ ఇంద్రియంబులు వాగుడు చేయునయ్యా
7) ఇంద్రియంబులు వశము చేసుకొని వాసుదేవాయనుచూ
ఇంద్రియంబుల స్వాధీన పరచిన, సకలేశ్వరుడయ్యా
నిరతము భక్తిని బుద్ధిని నిలిపిన ప్రజ్ఞావంతుడయ్యా
8) విషయ చింతచే విషయాసక్తి కోరిక గల్గునయ్యా
కోరిక చేతను క్రోధము బలమై పరిణమించునయ్యా

9) మోహము చేతను విస్మృతి జెంది బుద్ధినాశనమొందు
విషయచింతయే చెడుకు మూలమని విజయా వినుమయ్యా
జయంచు ఇంద్రియాలు యోగముచేత యోగరాజ నీవూ
10) విషముతో సమానము విషయంబులై విజృంభించునయ్యా
ఎవ్వని చిత్తము శాంతిని బొందునో వాడు స్థిత ప్రజ్ఞుడయ్యా
11) సంయమ వంతుడు స్థిత ప్రజ్ఞుండు శాంత నిష్ఠుడయ్యా
స్థిరత్వ బుద్ధికి ఆత్మజ్ఞానము సిద్ధి బొందునయ్యా
12) చిత్త స్థైర్యము లేని వారికి ఏకాగ్రత లేదూ
ఇంద్రియాలకు లోబడి మనుస్సు బుద్ధి నాశమొందు
బుద్ధినశించిన భావము పోవును శాంతి సుఖము లేదూ
13) విషయ వాంఛచే ప్రజ్ఞయు దైవ భక్తి పోవూ
సర్వాధికారి మనుస్సు మరల్చక మంటగలిసి పోవూ
14) ఇంద్రియ జయాలే పుణ్యపురుషుడు అర్జున వినుమయ్యా
ప్రజ్ఞావంతుడు చలనము పొందడు స్థిరబుద్ధివాడూ
15) జ్ఞాని యెప్పుడు పరమాత్మయందు వర్తించు చుండు
అజ్ఞాను లెప్పుడూ కామభోగములు కవ్వడి విడవరుగా
యోగికి రాత్రి - భోగికి పగలయ్యా
భోగికి పగలు - యోగికి రాత్రయ్యా
16) నిశ్చలంబగు సాగరమందు నదులు కలియుచుండు
సాగరంబువలె శాంతి నిష్ఠుడు సరళి నుండునయ్యా
చెడు విషయంబులు కోరిన వారికి శాంతి లేదయ్యా
17) అన్ని కోరికలు ఆశలు వదిలి ఆత్మజ్ఞాని గమ్మూ
ఆశ కోరికలు వదిలినవాడు పుణ్యపురుషుడయ్యా
18) బ్రహ్మస్థితిని పొందిన వాడు మోహము నొందడయ్యా
బ్రహ్మస్థితిని పొందిన వాడు మోక్షమార్గమేగు
సాంఖ్య యోగమును అర్జునకు అచ్యుతుండు పలికె
రాజరాజ మహారాజా కౌరవ రాజా వినుమయ్యా

**ఓమ్ తత్‌సత్**

**శ్రీకృష్ణార్పణమస్తు**

ఓమ్ శ్రీకృష్ణపరబ్రహ్మణే నమ:

# 3. కర్మ యోగము

లోకమున కర్మచేయక ఏజీవియు నుండ లేదు. వారి వారికి నియమితము లైన కర్మలను తప్పక నిష్కామ బుద్ధితో అచరింపవలెను. కర్మములను ఫలాపేక్ష లేక ఈశ్వరార్పణ బుద్ధితో చేయవలెను. ఏకర్మ ముక్తి నిచ్చును? ఏకర్మ బంధము కల్గించును? ఏకర్మ మంచిది? ఏది చెడ్డది? మొదలగు విషయములు విపులముగా చర్చింపబడుటచే దీనిని కర్మయోగమనిరి.

**అర్జునుడు శ్రీకృష్ణ పరమాత్మతో యిలా అంటున్నాడు.:-**

**పాట**:- కర్మము కంటె జ్ఞానము మేలా కర్మజేయుమనుచు
హింసాకరమగు యుద్ధమేలా ప్రేరేపించెదవు
సందిగ్ధములౌ నీదు మాటలే సందేహమాయే!
జ్ఞానము మేలో కర్మము మేలా కమలాక్ష జెప్పుమా!

శ్రీకృష్ణ పరమాత్మ అర్జునునితో అనాసక్తి భావముతో నియమిత కర్మలు అచరించుట ఉత్తమము అని తెలియచేయుచున్నారు.


**పాట**:- సాంఖ్యయోగమును కర్మయోగమును కవ్వడి వినుమయ్యా
సనకాదులవలె సన్యాసులందరు సాంఖ్యయోగులయ్యా
జనకాదులవలె కర్మయోగులు కవ్వడి వినుమయ్యా
ముక్తి మార్గములు మొదటనే దెల్పితి పాండవ మధ్యముడా!
కర్మలు జేయక వుందువేని మరి కలుగదు జ్ఞానంబు
క్షణమైనను కర్మజేయక ఉండలేరూ పార్థా
జ్ఞానియు మూఢుడు సమమే యౌదురు కర్మలు జేయుటలో
ఉద్దేశ్యాలలో తారతమ్యము ఉండునయ్యా చాలా
పనులు జేసెడి అవయవాలను బలముగా కట్టేసి
కోరికలెన్నో మనస్సులో ఉరుకుచు కుతకుతలాడంగా
కర్మలు విడిచిన మిథ్యాచారి కర్మ బద్ధుడౌను
జ్ఞానియెప్పుడు, ఫలాశవదిలి, కర్మలు చేయును ఇంద్రియాల తోడ
జ్ఞానేంద్రియములు మనస్సు చేతనే గట్టిగా అరికట్టి
కర్మేంద్రియములు కోర్కెలు విడిచి కర్మ చేయునయ్యా
ప్రజల బాగుకై కర్మము జేయుట పరమధర్మమయ్యా

కర్తవ్య కర్మను కవ్వడి జేయుము జీవయాత్ర కొరకు
యజ్ఞరూపమగు కర్మలు జేయుము ఆశలు వదిలేసి

॥ మా॥ శ్రీకృష్ణపరమాత్మ అర్జునునితో ఫలాపేక్ష లేక-చేయబడు కర్మ యజ్ఞములేయని అట్టి యజ్ఞములు చేయవలసిన ఆవశ్యకతను తెలియజేస్తున్నారు.

॥పాట॥ బ్రహ్మ దేవుడు యిట్లు బల్కెను ప్రజలనెల్ల జూచి
యజ్ఞాదులచే దేవతలను తృప్తిపరుచుడయ్యా
వర్షాదులచే వారు మిమ్ములను పోషింతురయ్యా
దేవతలిచ్చిన భోగవస్తువులు దేవతార్చన చేయుడి
దేవతార్చన చేసిన పిమ్మట ప్రసాదంబు పార్థా
సత్పురుషులు ప్రసాదంబును సేవింతురయ్యా
యజ్ఞము చేయక పామరులు పాడైపోవుదురు
అన్నము వలన భూతప్రాణులు అర్జున గలుగునయ్యా
వర్షము వలన అన్నము కల్గెను కవ్వడి వినుమయ్యా
యజ్ఞమువలన వర్షము కల్గెను కవ్వడి వినుమయ్యా
యజ్ఞము కర్మవలన సిద్ధించును పార్థా వినుమయ్యా
కర్మలు పుట్టె వేదము నుండి కవ్వడి వినుమయ్యా
వేదము పుట్టెను పరమాత్మలో పార్థా వినుమయ్యా

## ధర్మ చక్రము




ధర్మ చక్రము జరుగుచున్నది ధరణిలోన పార్థా వినుమయ్యా

పరమేశ్వరుడే జగచ్చక్రమును నడుపుచున్నాడయ్యా
ఆత్మారాముడు ఆత్మతృప్తుడు ఆత్మసంతోషి పార్థా
ఆత్మజ్ఞానికి కర్తవ్య కర్మలు ఏవిలేవు పార్థా
పెద్దలు చేసిన రీతిగ కర్మలు చిన్నవారు చేయుదురు.
పెద్దలు నడతయే పిల్లలు నడుతురు పార్థా వినుమయ్యా
కర్మలు జేయక నుందు వేనిమరి లోకము చెడిపోవూ
సత్సహవాసము చేయకుండిన దుస్సహవాసము సిద్ధమగునుపార్థా.

**॥మా॥** శ్రీకృష్ణ పరమాత్మ అర్జునునితో జ్ఞాని - అజ్ఞాని లక్షణాలు కర్మలు చేయుటలో భేదాలు తెలియజేస్తున్నారు.

**॥ పాట॥** ప్రకృతి రీతిగ పనులు చేయును ప్రతివాడు బాబూ!
జ్ఞానియు మూఢుడు సమమే యౌదురు కర్మలు చేయుటలో
కర్మములకు కర్తనేనని మూఢాత్ముండు అహంకారియెపుడూ
అజ్ఞానులు ఫలాపేక్షతోకర్మలు జేతురయ్యా
ప్రకృతి గుణముతో ముగ్ధులై జనులు పామరులైనారూ!
అజ్ఞానులు నన్ను దూషింతురు అర్జున వినుమయ్యా
అజ్ఞానులు అసూయాపరులై చెడిపోవుదురు పార్థా వినుమయ్యా

**మా॥ అర్జునా॥** వీరశిఖామణీ! గుణకర్మ విభాగము యొక్క గుట్టును యెరింగిన జ్ఞాని గుణకార్యములగు ఇంద్రియములు విషయములందు ప్రవర్తించు చున్నవని తలంచి తాను వాటిని అంటుకొనడు. ఆత్మ నిష్ఠ బుద్ధితో సమస్త కర్మలు నాయందు సమర్పించి ఆశయు మమకారము లేనివాడై యుద్ధము చేయుము.

**మా॥ అర్జునుడు॥** బావా కృష్ణా! తన కిష్టము లేక పోయినను బలవంతముగ దేనిచేతనో నెట్టబడిన వాని వలె మానవుడు పాపము చేయు చున్నాడే.! కృష్ణా! ఆప్రబల శక్తి ఏది?

**శ్రీభగవానువాచ॥** **పాట**

రజోగుణంబున కామక్రోధములు కవ్వడి పుట్టునయ్యా
తీరని ఆకలి కల్గిన పాపరాసులు నిత్యశత్రువులయ్యా
పొగచేత అగ్ని, ధూళిచే అద్దము కప్పి వేయునట్లు పార్థా వినుమయ్యా

మావిచే పిండము కప్పినట్లుగా అర్జునా వినుమయ్యా
ఆత్మజ్ఞానము కామము చేత కప్పబడి యుండునయ్యా
తృప్తియే లేని నిత్య శత్రువు కామమయ్యా పార్థా
అగ్నికి తృప్తిలేదయ్యా, కామానికి తృప్తి లేదు పార్థా
తృప్తిలేని ఈ కామంబును ఖండించు పార్థా
పాడుచేయు కామంబునకు దు:ఖమేలనయ్యా
కామంబు ఇంద్రియంబులును బుద్ధిని మనస్సును ఆశ్రయించు పార్థా
జ్ఞానమును ఆవరించి జీవుని పరవశుని చేయు పార్థా
ఇంద్రియంబుల అదుపున పెట్టు పారద్రోలుము కామాదులనయ్యా
విషయాలకంటే ఇంద్రియంబులు మనస్సు గొప్పదయ్యా
మనస్సు కన్నను బుద్ధి గొప్పది పాండవ మధ్యముడా
బుద్ధికన్నను ఆత్మ గొప్పది అర్జునా వినుమయ్యా
కామము జ్ఞానికి ముఖ్య శత్రువు కవ్వడి వినుమయ్యా
ఆశను త్రుంచుము ఆత్మజ్ఞానమును తెలుసుకొనుము పార్థా
కర్మ యోగమును అచ్యుతుండు అర్జునకు దెలిపె
రాజ రాజ మహారాజ కౌరవ రాజా వినుమయ్యా

**మా॥** అర్జునా ఫలాశక్తిని వదిలి నిరంతరము చేయదగిన కర్మమును చేయుము. అసక్తిలేక కర్మను చేయువాడు ముక్తిని పొందగలడు. అర్జునా ముల్లోకములందున నేను విధిగా చేయవలసిన పని ఏదియు లేదు. నేను పొందనిదియు పొందవలసినది అగు ప్రయోజనము ఏదియు లేదు. నేను కర్మము చేయకుండిన మానవులు సర్వ విధములా నాయొక్క మార్గమునే అనుసరించెదరు. జ్ఞాని తన ఆచరణను జూచి అజ్ఞానులు నేర్చుకొనునట్లు మంచి కర్మములను ఫలాసక్తి భావము లేక చేయవలెను. ప్రకృతి వలన పుట్టిన సత్వ రజస్తమోగుణములు చేయుట చేతనే సమస్త కార్యములు జరుగుచున్నవి. అజ్ఞాని అహంకారముతో నేనే అన్నిటికి మూలమని విర్రవీగుచుండును. అర్జునా నీవు జ్ఞానివి కమ్ము.

**ఓం తత్ సత్ శ్రీకృష్ణార్పణమస్తు**

ఓమ్

శ్రీకృష్ణ పరబ్రహ్మణేనమః

# 4. జ్ఞానయోగము

ఈ అధ్యాయమునందు జ్ఞాన సంబంధమైన విచారణ యుండుట చేతను జ్ఞాన తపస్సు జ్ఞాన యజ్ఞము జ్ఞానాగ్ని జ్ఞాన ఖడ్గము మొదలగునవి వర్ణింప బడుటచే ఈ అధ్యాయమునకు జ్ఞాన యోగమనిరి.

**॥ హా॥మా॥** ప్రతి అధ్యాయమున యోగము అంటున్నారు ఇటువంటి యోగవిద్యను మొట్ట మొదట ఎవ్వరు ఎవ్వరికి చెప్పినారు. ఏవిధముగా ఈయోగవిద్య వ్యాప్తి చెందినది.

**క॥ మా॥** శ్రీభగవానుడు అర్జునునితో యిట్లు పలుకు చున్నారు.

**శ్రీభగవానువాచ॥** **పాట॥**

సూర్యనికిదియే మొదటు చెప్పితిని సవ్యసాచి గనుమా
సూర్య దేవుడు మనువుకు చెప్పెను సవ్యసాచి గనుమా
మనువు చెప్పెను ఇక్ష్వాకునకు అర్జునా వినుమయ్యా
పరంపరగను రాజులు ఋషులు ఎరిగినారు పార్థా
బహుకాలంబునకు యోగవిద్య మరుగు పడెను పార్థా
రహస్యమైనది యోగవిద్యను అర్జునా నీకిప్పుడు
భక్తుడు నీవని బాగుగా తెల్పితి అర్జునా వినుమయ్యా

**॥అర్జునుడు॥** బావా! కృష్ణా! పుట్టె కదా సూర్యుడెప్పుడో మొట్టమొదట
నీవు పుట్టిన దంతయు! నిన్న మొన్న
ఇట్టి యోగంబు చెప్పుట! ఎట్లు కల్గె
చెప్పుము కృష్ణ సందేహ! మిప్పుడయ్యే

**॥కృష్ణుడు॥** నీకు నాకును జన్మలే! న్ని యేగతించె
వెలుగుదును నేను జన్మల! చరిత మెల్ల
నీదు జ్ఞానంబు స్వల్పమై! నదియెకాన
నీకు తెలియుట కష్టంబు! నిజము పార్థా

శ్లో॥ యదాయదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత।
అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానాం సృజామ్యహమ్॥

మా॥ ఓ అర్జునా! ఎప్పుడెప్పుడు ధర్మము క్షీణించి అధర్మము వృద్ధియగుచుండునో అప్పుడప్పుడు నన్ను నేనే సృష్టించుకొనుచుందును.

శ్లో॥ పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చదుష్కృతాం।
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే॥

మా॥ అర్జునా! సాదు సజ్జనులను సంరక్షించుట కొరకును, దుర్మార్గులను శిక్షించుట కొరకు, ధర్మమును లెస్సగా స్థాపించుట కొరకు నేను ప్రతియుగమునందును అవతరించుచున్నాను.

**॥శ్రీ భగవానువాచ॥ పాట॥**

నీవూ నేనూ ఎన్నో జన్మములెత్తినాము పార్థా!
అన్ని జన్మములు నాకు తెలియును. ఎరగలేవు నీవూ.
జన్మ రహితుడు నాశరహితుడు అర్జునా నేనయ్యా
సమస్త భూతాల ప్రభువును నేను సర్వేశ్వరుడ నయ్యా
మాయకు లోబడి పుట్టుచుందువు మామూలుగా నీవు
అవతరింతును నేను ప్రకృతి మాయను వశముచేసుకొనుచు
ధర్మము తరిగి అధర్మంబు వృద్ధిచెందువేళా
సాదు రక్షణ దుష్టశిక్షణకై జన్మింతునయ్యా
నాదు జన్మలు జన్మములోని తత్త్వమెరుగువాడు
జన్మమెత్తడు మోక్షమార్గమేగు సవ్యసాచి వినుమా
కామము క్రోధము భయము వదలి జ్ఞానతపస్సుచేయు
నాయందే మనసుంచి నన్ను సేవించిన నన్ను చేరగలవు
ఏఏవిధంబున చేరదలుతురో అట్లు చేర్చుకొందునయ్యా
ఆరాధింతురు ఆయాదేవతలను వారికర్మలబట్టి
ఆత్మసిద్ధి అంతసులువుగారాదు అర్జునా వినుమయ్యా

మా॥ శ్రీకృష్ణపరమాత్మ అర్జునునికి భగవానుని ప్రభావము మరియు నిష్కామకర్మయోగ వివరణ తెలియజేసి మహాత్ములగు యోగుల ఆచరణ మహిమను తెలియజేస్తున్నారు.

**శ్రీభగవానువాచ॥** **పాట॥**

భూలోకంబున పుణ్యమొందుట సులభమోయి పార్థా!
కులముల నాల్గింటి కల్పించితిని గుణకర్మలబట్టి
బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులై పలుకబడుదురయ్యా
కర్మలు నన్ను అంటలేవు కవ్వడి వినుమయ్యా
ఫలితము కోరక కర్మచేతును పార్థా నేనయ్యా
కర్మవిషయము అగాధమైనది అర్జునా వినుమయ్యా
కర్మవిచారము నెరిగిన మనుజుడు బుద్ధియుక్తుడయ్యా
సత్కర్మలుచేసియు పాపకర్మలను ఖండనచేయుమయ్యా
కర్మఫలముపై ఆసక్తి వదిలి నిత్యతృప్తుడగుము
ఆశనుద్రుంచి అదుపులో మనస్సునుంచు పార్థా
సుఖదు:ఖములు లాభనష్టములు సమముగ మదినెంచి
జీవనయాత్రకు తగినమటుకు కర్మలు చేయుమయ్యా
ఈశ్వరార్పణముగా కర్మలుచేసినా పాపమంటదోయి

**మా॥** అర్జునా! కర్మయందు అకర్మను, అకర్మయందు కర్మను ఎవడుచూచునో వాడే మనుష్యులలో బుద్ధిమంతుడు. వాడే యోగి. కర్మఫలమునందలి ఆసక్తిని వదలి నిత్యతృప్తుడును దేనిపై ఆధారపడియుండనివాడు, ఆశలేనివాడు మనస్సు , ఇంద్రియములను నిగ్రహించినవాడు, అందినదానితో తృప్తినొందువాడు, సమస్త పరిగ్రహములను వదిలినవాడు సాత్విక కర్మలు చేయువాడు పాపబంధములకు గురికాడు. నీటిలో తామరాకుయుండియు తామరాకునకు నీరుఅంటదు. అవిధముగా జ్ఞాని లోకకళ్యాణార్థము కర్మలుచేసియు కర్మబంధములకు చిక్కడు. అరునా వివిధయజ్ఞములను అందు జ్ఞానముయొక్క విశిష్టతను తెలియజేసెదను వినుము. బ్రహ్మమే హోమము హావిస్సు, అగ్నియు, అర్పణక్రియ బ్రహ్మమే పార్థా. బ్రహ్మబుద్ధిగల పరమపురుషుడు పొందెడి పలము బ్రహ్మమే. దేవతార్చన ఆరాధించుట, యజ్ఞము చేయుట బ్రహ్మమే పార్థా.

**శ్రీభగవానువాచ॥ పాట॥**

దేవతార్చన, ఆరాధించుట, యజ్ఞము చేతురయ్య
అగ్నియందున జీవాత్మను యజ్ఞముచేత వ్రేల్చువారు కలరు
శబ్దాదివిషయాలు ఇంద్రియాగ్నిలో వ్రేల్చువారు కలరు
కఠోరవ్రతములు జపతపములు చేయువారు కలరూ
ప్రాణాయామము పారాయణము చేయువారు కలరూ
ఆహారనియమము కొందరు చేతురు అర్జునా వినుమయ్యా
యజ్ఞము చేసిన ఆహారము అమృతరూపమయ్యా
ఆహారయజ్ఞము అమృతమైనది అర్జునా భుజించు
చేసిన యజ్ఞము చేసినంతయు ఫలముకలుగు పార్థా

**మా॥** అర్జునా! కొన్నియజ్ఞములను తెలిపెదను. ద్రవ్యయజ్ఞము, జపయజ్ఞము, తపయజ్ఞము, జ్ఞానయజ్ఞము, ఇంద్రియ సంయమననము, విషయనిరోధము, మనోనిగ్రహము, ప్రాణాయామము, ఆహారనియమము, వేదాధ్యయనము, అర్థజ్ఞానము, అన్ని యజ్ఞములలో జ్ఞాన యజ్ఞమే శ్రేష్ఠము. జ్ఞానమునకు సమానమైన పవిత్రకరమైన వస్తువు మరియొకటి లేదు.

**భగవానువాచ॥ పాట॥**

జ్ఞానసాధనకై శ్రద్ధతో గురువును గుర్తించు పార్థా.
సాష్టాంగముగా సావధానముగా వందనంబుచేయు
శ్రద్ధావంతుడు జితేంద్రియుడు జ్ఞానము పొందునయ్యా
జ్ఞానము పొందిన పండితులెప్పుడూ మోహము చెందరయ్యా
సమస్త భూతాలయందు సర్వేశ్వరుని చూడగలరు పార్థా
పాపము చేసిన క్రూరపాపియు పార్థావినుమయ్యా
పాపమనెడి సముద్రంబును జ్ఞాన తెప్పచే దాటగలరు పార్థా
చక్కగా మండెడు అగ్ని కట్టెలను భస్మంబు చేయునయ్యా
చక్కని జ్ఞానము జ్ఞానాగ్నియై సర్వకర్మలు భస్మముచేయునయ్యా
శ్రద్ధాభక్తిని జ్ఞానము పొందుము శ్రవణాదులచేత
జ్ఞానివికమ్ము సంశయాలను జ్ఞానఖడ్గముతో ఖండించు పార్థా

ఓమ్ తత్ సత్ శ్రీకృష్ణార్పణమస్తు॥

ఓమ్ శ్రీకృష్ణపరబ్రహ్మణే నమ:

# 5. కర్మ సన్యాసయోగము

సన్యాసమనగా త్యాగము. కర్మ సన్యాసమును గూర్చి వివరముగా బోధించిన అధ్యాయము అగుటచేతను మరియు కర్మయోగము, జ్ఞానయోగము రెంటిని గూర్చి వచింపబడి ఉండుటచే దీనికి కర్మ సన్యాసయోగమని పేరువచ్చినది.

**అర్జునుడు**! బావా కృష్ణా ! కర్మ త్యాగమును మరియొకప్పుడు కర్మయోగమును ప్రశంసించుచున్నావు. ఈరెండింటిలో ఏదిమేలో నాకు నిశ్చయించి ఒక్కదానిని చెప్పుము.

**శ్రీభగవానువాచ॥** **పాట॥**

సాంఖ్యయోగము, కర్మయోగము రెండూ మోక్షములే.
కర్మయోగము శ్రేష్ఠమనుచు కవ్వడి తెలియుమయ్యా.
సాంఖ్యయోగము, కర్మయోగము ఫలితమొక్కటే పార్థా.
కర్మయోగమును నాచరింపక సాంఖ్యయోగము సాద్యపడదు పార్థా
దేనిని కోరదు ద్వేషింపదు ద్వంద్వ రహితుడు సాంఖ్యయోగి పార్థా
సుఖదు:ఖములు సమానంబుగా సవ్యసాచి చూడు
నిష్కామ కర్మచే నిర్మలహృదయము కలుగునయ్యా పార్థా
నిర్మలహృదయుడు మనస్సును జయించునయ్యా
ఇంద్రియంబులను జయించు, పార్థా ఆత్మజ్ఞానివికమ్మ

అర్జునా! పరమార్థ తత్త్వము నెఱిగిన యోగయుక్తుడు, చూచుచున్ననూ వినుచున్ననూ, తాకుచున్ననూ, వాసనచూచుచున్ననూ, తినుచున్ననూ, నడుచుచున్ననూ, నిదురించుచున్ననూ, ఊపిరివిడుచుచున్ననూ మాట్లాడు చున్ననూ, కన్నులు తెరుచుచున్ననూ, మూయుచున్ననూ ఇంద్రియములు వాని వాని విషయములందు ప్రవర్తించుచున్నవని నిశ్చయించినవాడై నేనొక్కింతైననూ ఏమియు చేయుటలేదు. అని తలంచును. తాను చేయు కర్మలను పరమాత్మకర్పించి ఆసక్తిని విడిచి తామరాకునీటిచే అంటబడనటుల పాపముచే అంటబడకుండును. యోగులు చిత్తశుద్ధి

కొరకై ఫలాసక్తిని విడిచి శరీరముచేత మనస్సుచేతను, బుద్ధిచేతను అభిమానములేని ఇంద్రియములచేతను కర్మలను చేయుచున్నారు. యోగయుక్తుడు కానివాడు ఫలాపేక్షతో కర్మలుచేసి కర్మబద్ధుడగుచున్నాడు. పరమాత్మ ఎవ్వనియొక్క పాపముగాని, పుణ్యముగాని స్వీకరింపడు. అజ్ఞానముచేత జ్ఞానముకప్పబడి జీవులు భ్రమనొందుచున్నారు. ప్రకృతి సంబంధము వలన కలిగిన జన్మాంతర సంస్కారమే. అయాకర్తృత్వాదులను కలుగచేయుచున్నది. అర్జునా! సాంఖ్యయోగి, కర్మయోగి లక్షణాలు మరియు జ్ఞానయోగము గురించి తెలియజేస్తున్నాను, వినుము.

**శ్రీభగవానువాచ॥** **పాట॥**

ఆత్మయందున సుఖించువాడు రమించువాడు ఆత్మజ్ఞాని పార్థా
ఆత్మానందము పొందువారు మరివిషయానందము వదలాలి విజయా.
విద్యావినయము విప్రునియందు,గోవునందున, చండాలునియందు,
ఏనుగునందు, శునకమునందు పరబ్రహ్మమును పార్థా చూడుమయ్యా
జ్ఞానులు అందరిలో సమానంబుగాచూతురు బ్రహ్మమును
సర్వ భూతములందు ఆత్మఒక్కటే అర్జునా గనుమయ్యా
స్థిరబుద్ధియు మోహరహితుడు బ్రహ్మమునందే నెలకొనియుండునయ్యా
బ్రహ్మవిధుండు ప్రియాప్రియములకు ప్రీతినొందదయ్యా
భోగభాగ్యములు క్షణికమైనవి. వీటనెప్పుడూ నమ్మరాదుపార్థా
విషయానందము దు:ఖహేతువు గుర్తించు కొనుమా.
బ్రతికి యుండగనే కామక్రోధములు జయించుపార్థా
చిత్తము జయించిన ఆత్మజ్ఞానులు మోక్షమొందుదురయ్యా
అర్జునా! భక్తిసహితమగు ధ్యానయోగమును చెప్పెదవినుమయ్యా
బాహ్యవిషయముల బయటనే వదిలి బాగుగా వినుమయ్యా
భ్రూమధ్యంబున దృష్టిని నిలిపి నాశికా పుటమందు సవ్యసాచి వినుమా
చరియించు శ్వాసల ప్రాణా పానవాయువు లెప్పుడు సమానంబుచేయు
ఇంద్రియంబుల మనస్సు, బుద్ధిని స్వాదీనంబుజేయుమయ్యా
ఇచ్ఛాభయము, క్రోధము గెలిచిన ముక్తికలుగునయ్యా

ఓమ్ తత్‌సత్ శ్రీకృష్ణార్పణమస్తు

ఓమ్ శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః

# 6. ఆత్మసంయమ యోగము

ఆత్మ అను పదమునకు శరీరము, ఇంద్రియములు మనస్సు, బుద్ధి అనియు అర్థము. వీటి అన్నింటి యొక్క నిగ్రహమెట్లు సాధించవలెనో ఆపద్ధతులన్నియు చక్కగా ఈఅధ్యాయమున బోధింపబడుటచే దీనికి ఆత్మసంయమ యోగమని పేరు వచ్చినది. దీనినే ధ్యానయోగమనియు చెప్పవచ్చును.

**హా॥ మా॥** పరమాత్మ సాంఖ్యయోగము, కర్మయోగము, జ్ఞానయోగము చెప్పారుగదా! ఇప్పటికైనా అర్జునుడు యుద్ధానికి వెళ్ళాడా!

**క॥మా॥** లేదు మరల పరమాత్మ నిష్కామ కర్మయోగము గురించి యోగారూఢుని లక్షణాలు జ్ఞానియొక్క స్వభావము తెలియజేస్తున్నారు.

**శ్రీభగవానువాచ॥** **పాట॥**

కర్మత్యాగి ఫలమాసింపక కర్తవ్యకర్మను చేయునయ్యా పార్థా
కర్మను త్యజించినవాడు యోగికాదయ్యా పార్థా
సంన్యాసి ఫలమాసింపక కర్తవ్యకర్మను చేయునయ్యా పార్థా
నిష్కామ కర్మచే ధ్యానయోగమును కవ్వడి పొందుమయ్యా
విషయవాంఛలయందును కర్మలయందును తగుల్కొననివాడు
యోగారూఢుడు కర్మలయందు ఆసక్తి వదిలి ఆత్మస్థితిని కలిగియుండు పార్థా
ఇంద్రియాలను అదుపులోపెట్టి మనస్సుజయించు పాండవ మధ్యముడా
మనస్సు జయించినా మనస్సు మిత్రుడు లేక శత్రువయ్యా
మనస్సును జయించినా పరమశాంతిని పొందునయ్యా పార్థా
బయట శత్రువులు, మిత్రులుగాని వేరులేరు పార్థా
సుఖదు:ఖములు మానావమానంబులు సమానంబుగా చూడు
మట్టి, రాయి, బంగారము సమానంబుగా యోగిచూచునయ్యా

**మా॥** అర్జునా! జ్ఞాన విజ్ఞానములచే తృప్తినొందుట, నిర్వికారుడై ఉండుట, ఇంద్రియములను లెస్సగా జయించుట, మట్టి, రాయి, బంగారము వీనిని సమముగా చూచుట యోగారూఢుని లక్షణములు.

మేలుచేయువారియందు, శత్రువులయందు, పావులయందు, మధ్యవర్తులయందు సమభావము కలిగియుండు వాడే శ్రేష్ఠుడు. తననుతాను ఉద్ధరించుకొను వారికి మాత్రమే భగవానుడు సహాయము చేయుచున్నాడు "God helps those who help themselves"

**హా॥ మా॥** ఆసనములు వేరువేరని శాస్త్రములు ఘోషించుచున్నవి కదా! జ్ఞాని ఏఆసనముపై ఎట్లు కూర్చుండవలయును? ఎట్లు ధ్యానము చేయవలయును చెప్పి కృతార్థుని చేయుము.

**క॥ మా॥** నీవు నన్నడిగినట్లే శ్రీకృష్ణ పరమాత్మ ధ్యానయోగపద్ధతిని తెలియజేస్తున్నారు.

**శ్రీభగవానువాచ॥ పాట॥**

అర్జునా! యోగాభ్యాస క్రమమును తెల్పెద కవ్వడి వినుమయ్యా
ఏకాంతముగా ఏకాకిగా సమతలస్థలమును సవ్యసాచి నీవూ
దర్భాసనమును కృష్ణాంజనమును కృషితోడ పరచవలయు
శుద్ధ వస్త్రమును శ్రద్ధతోను సవ్యసాచి పరచు
శరీరంబును, శిరస్సును, కంఠమును సమముగా నిలుపుమయ్యా
కదలక కూర్చుని కన్నులాడక కవ్వడి నీవయ్యా
దిశలు చూడక నాసికాగ్రమున చూపునిలుపు పార్థా
చరియించు శ్వాసల శాంతత సాధించు సవ్యసాచి నీవూ
ఇంద్రియంబుల మనస్సు, బుద్ధిని స్వాదీనంబుచేసి
ప్రశాంత హృదయుడై నిర్భయవంతుడై పార్థా వినుమయ్యా
బ్రహ్మచారియై నిర్మల చిత్తముతో నన్నే ధ్యానించు
గాలిలేనిఎడ దీపమువెలుగును మనస్సు నటుల నిలుపు

**హా॥ మా॥** ఇట్లు చేయు యోగమునకు ఆహారనియమాలు ఉన్నాయా?

**క॥ మా॥** ఉన్నాయి. పరమాత్మ పార్థునికి తెలియజేస్తున్నారు.

**శ్రీభగవానువాచ॥ పాట॥**

తిండిపోతునకు నిరాహారికి యోగమబ్బదోయి.
మితమగు తిండి, మితమగు నిద్ర మేలు యోగమునకు
యుక్తాహారము, యుక్తవిహారము మేలు యోగమునకు

**అర్జున ఉవాచ॥** **పాట॥**

ఓమధుసూదనా! నీవుచెప్పిన యోగము యోచింప
కష్టతరమై మనస్సు నిలుపుట కష్టమయ్యా బావా
యోగసిద్ధికై మనస్సునిలుపు మార్గమేదో తెలుపుమయ్య బావా
మనస్సుచంచలమైనది క్షోభచేయును గయ్యాళిది బావా
మనస్సు నిలుపుట మాటలుకాదు గాలిమాటలయ్యా
మూటగట్టిన గాలివలెను ఉండు మనస్సుబావా

**శ్రీభగవానువాచ॥** **పాట॥**

మనస్సు చంచలమైనది క్షోభచేయును సంశయంబులేదు
అభ్యాసముచే, వైరాగ్యముచే చిత్తము జయించు పార్థా
నిర్మల చిత్తములేని వానికి యోగమబ్బదోయీ
అభ్యాసముచే మనోనిగ్రహము పొందవలెను పార్థా
ధైర్యయుక్తమగు బుద్ధిచేతను మెల్లమెల్లగా
అటకాయించే మనస్సును ఎప్పుడూ ఆత్మయందు ఉంచు
నాయందే చిత్తము శ్రద్ధతో నిలుపుము నన్నుచేరగలవూ

**అర్జున ఉవాచ॥** బావా కృష్ణా ధ్యానయోగమున శ్రద్ధకలిగియు యోగము సాధింపలేక ప్రయత్నబలము కొరతబడుటచే పూర్ణసిద్ధిని పొందజాలక యోగమునుండి జారినవాడు యోగాభ్రష్టుడు కదా!. ఇట్టివానిగతి ఏమగును తెలుపుమయ్యా పురుషోత్తమా!.

**శ్రీభగవానువాచ॥** **పాట॥**

యోగాభ్రష్టుడు పుణ్యవంతులతో స్వర్గలోకముచేరునయ్యా
పుణ్యవంతులతో యోగులతోడ కొంతకాలముండునయ్యా
యోగులవంశమున యోగాభ్రష్టుడు జన్మనెత్తునయ్యా
వదిలిన యోగవిద్యను పూర్ణసిద్ధిని పొందునయ్యా పార్థా
తపసి కంటెను యోగి ఉత్తముడు కవ్వడివినుమయ్యా
కర్మనిష్టుల జ్ఞానులకంటె గొప్పవాడు యోగి,
నన్నే సేవించు నాదుసేవకుడు నన్నుచేరునయ్యా
నన్ను సేవించు భక్తులకు మరుగునలేను పార్థా

ఓమ్ తత్సత్ శ్రీకృష్ణార్పణమస్తు

ఓమ్ శ్రీకృష్ణ పరబ్రహ్మణేనమ:

# 7. విజ్ఞానయోగము

విజ్ఞానయోగమనగా విశేషజ్ఞానము లేదా అనుభవపూర్వకమైన జ్ఞానమును గూర్చి విశేషముగా తెలుపబడిన అధ్యాయమగుటచే దీనిని విజ్ఞానయోగమందురు.

**పా॥ మా॥** భగవద్గీత అంటే ప్రపంచములో ఎంతప్రఖ్యాతి ఉన్నదో భగవంతుడు చెప్పిన వివిధ యోగాలు తెలుసుకుంటే నాకు బాగుగా అర్థమగుచున్నది. మరల పరమాత్మ ఏమంటున్నాడు.

**కౌ॥ మా॥** శ్రీకృష్ణ పరమాత్మ విజ్ఞానసహితమగు జ్ఞానమును పరాప్రకృతి, అపరాప్రకృతిలయొక్క వర్ణనను పార్థునికి తెలియజేస్తున్నారు.

**శ్రీభగవానువాచ॥** **పాట॥**

అర్జునా! నాయందే మనస్సుంచు నన్నే పూజించు నాదుభక్తుడగుము.
నన్నేగతిగా నమ్మిన భక్తుడు నన్నుచేరగలడు
అనుభవమైన జ్ఞానమును చెప్పెద అర్జునా వినుమయ్యా
ఇట్టి జ్ఞానమును తెలుసుకొన్న మరివేరువలదు పార్థా
జ్ఞానము కొరకై పరిగిడువారు వెయ్యికొక్కరయ్యా
ప్రయత్నించు వారిలో తత్త్వజ్ఞానము తెలియునొక్కడయ్యా

అర్జునా వేలాది మనుష్యులలో జ్ఞానసిద్ధికొరకు ప్రయత్నించువారు ఎవ్వడో ఒక్కడు. ప్రయత్నపరులైన ఆసిద్ధులలో కూడ యదార్థముగా నన్నెఱిగెడివాడు ఏఒక్కడో. భూమి, నీరు, అగ్ని, ఆకాశము, వాయువు, అహంకారము, మనస్సు, బుద్ధియనెడు ఎనిమిది విధాల నాప్రకృతి విభజింపబడి యున్నది మహాబాహు! మరియొక్కటి అపరాప్రకృతి కలదు. ఇది జీవరూపమైనది. దీనిచేతనే జగత్తు దరింపబడి ఉన్నది. ఈనా పరాపరప్రకృతులనుండియే జడచేతనరూపములగు సర్వభూతములు ఉత్పన్నమగుచున్నవి. నేను సమస్త జగత్తుయొక్క సృష్టిప్రళయములకు మూలకారణుడని ఎరుగుము. ఓ ధనుంజయా ఈలోకాలన్నియూ దారములో గ్రుచ్చబడిన మణులవలె నాయందే యిమిడివున్నవి. సమస్త పదార్థములయందు పరమాత్మయొక్క అస్థిత్వము తెలియజేస్తున్నాను వినుము.

శ్రీభగవానువాచ॥ పాట॥

భూమియందలి గంధమునేను నీటియందున రసమును నేనయ్యా
సూర్యచంద్రుల తేజంబును ఆకాశమందు శబ్దము నేనయ్యా
వేదములందు ఓంకారంబును జీవులయందు జీవశక్తి నేనయ్యా
అగ్నియందున తేజంబును తపస్సులయందు తపోశక్తినయ్యా
సమస్తభూతాల మూలబీజము బుద్ధిమంతులలో బుద్ధిని నేనయ్యా
ధర్మసమ్మతమైన కామంబును పరాక్రమవంతుల పరాక్రమునేను
సాత్త్విక, రాజస, తామస గుణములు అర్జునా నేనయ్యా
మూడుగుణాలు నాయందున్నవి వాటియందుననేను లేను
సర్వజగత్తు మూడు గుణాలచే మోహితమగునయ్యా
త్రిగుణరూపియగు నాదు మాయను దాటలేరు పార్థా
త్రిగుణాతీతుడు అవ్యక్తుండు అర్జునా నేనయ్యా
నాదు భక్తుడు త్రిగుణంబులను దాటగలరు పార్థా
పాపాత్ములు మాయకులోబడి పాడైపోతారు
నన్నుభజింతురు నిష్ఠతోడను నాలుగుతెగలవారు
ఆర్తులు జిజ్ఞాసు, అర్థార్థులు, జ్ఞానులు నన్నుపూజింతురయ్యా
జ్ఞాని ఉత్తముడు జ్ఞానికి నేను ప్రీతిపాత్రుడయ్యా
ఎన్నోజన్మల సాధనముచే నెరుగగలరు నన్ను
వాసుదేవుడే సర్వంబని జ్ఞాని ధ్యానించునయ్యా
చిల్లరదేవతలను పూజించెదరు చిన్నచిన్నవారు
వ్యామోహంబుతో దేహవాంఛలకై క్షుద్రదేవతలు కవ్వడి కొలిచెదరు
ఐహికవాంఛలతోడ కొలుతురు అజ్ఞానులు నన్ను
కోరికలతో ఏఏనరుడు ఎట్టిదేవతల కొలుచుచుండునయ్యా
అందుభక్తియు శ్రద్ధయు కల్గునటుల అర్జునా చేసెదను
నేనే వానికి ఇష్టదేవతనై ఫలితమునిత్తును పార్థా వినుమయ్యా
మాయ యనెడి తెరచాటున నున్న చూడలేరునన్ను పార్థా
నన్ను ధ్యానించే నాదు భక్తులు నన్నుచూడగలరు
దూరముకాను నాదుభక్తులకు దగ్గరై వుందునయ్యా
బహ్మతత్వమును సంపూర్ణముగా తెలుసుకొందురయ్యా

ఓమ్ తత్‌సత్ శ్రీకృష్ణార్పణమస్తు

ఓమ్ శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః

# 8. అక్షరపర బ్రహ్మయోగము

క్షరమనగా నశించునది. అక్షరమనగా నాశరహితమైనది ‑ శరహితమగు పరబ్రహ్మమును గూర్చి బోధించు అధ్యాయమగుటచే దనికి అక్షరపరబ్రహ్మ యోగమనిపేరు వచ్చినది.

**అర్జునఉవాచ॥** **పాట॥**

బావా! కృష్ణా! బ్రహ్మమనగా ఆధ్యాత్మమనిన కర్మంబననేమి?
అది భూతమని అధి దైవమని దేనినందురయ్యా
ఓ మధుసూదనా దేహమునందు అధి యజ్ఞుడెవ్వరు?
యోగాభ్యాసికి అంత్యకాలమున అరయబడుదువెట్లు?

**మా॥** అర్జునుని ప్రశ్నలకు పరమాత్మ సమాధానమొసంగుచున్నారు.

**శ్రీభగవానువాచ ॥** **పాట॥**

నాశరహితము శ్రేష్ఠత్వము బ్రహ్మమోయిపార్థా
అధ్యాత్మంబు ఆత్మస్వరూపము అర్జునా వినుమయ్యా
సర్వభూతముల బావరూపములు సవ్యసాచి వినుమా
బావరూపములు భువినియందు కలుగజేయుట కర్మమోయి పార్థా
నాశనమయ్యే శరీరాదుల వస్తువులన్నీ అధిభూతమని అర్జునా వినుమయ్యా
హిరణ్యగర్భ విరాట్ పురుషుడు అధి దైవమని అర్జునా వినుమయ్యా
దేహమునందు అంతర్యామి అధి యజ్ఞుడు అర్జునా నేనయ్యా
అంత్యకాలమున నన్ను స్మరించుచు శరీరంబును వదులువాడు పార్థా
నన్నుస్మరించిన నాదుస్వరూపము పొందగలరు పార్థా
ఏభావంబును మరణకాలమున పాండవమధ్యముడా
ఏ ఏవిషయాలు చింతించునో అట్టిభావములు అర్జునా కల్గునయ్యా
నిరంతరము దైవచింతన దైవద్యానంబు చేయవలెను పార్థా
నన్నేస్మరించుచు యుద్ధము చేయుము జయము పొందగలవు
అభ్యాసముచే ధ్యానము చేయుము నిర్మల చిత్తముతో
నిరంతరముదైవ చింతనచే దైవప్రాప్తిని పార్థా పొందుదురు

**మా॥** శ్రీకృష్ణపరమాత్మ ప్రణవోపాసన దానియద్భుత ఫలితమును అర్జునకు తెలియజేయుచున్నారు.

శ్రీభగవానువాచ॥ పాట॥

ఇంద్రియ ద్వారములన్నిటి బాగుగా అర్జునా అరికట్టి
చిత్తము నెప్పుడు హృదయమందున స్థాపన చేయుమయ్యా
ప్రాణవాయువును బ్రహ్మరంధ్రమున పార్థా నెగనెట్టు
యోగనిష్టతో బ్రహ్మవాచకము ఓంకారంబును ఉచ్చరించవలయు
నన్నేస్మరించుచు దేహము వదలిన పరమగతిని మోక్షమొందునయ్యా

**మా॥** అర్జునా! నన్నుస్మరించుచు శరీరమును వదిలినవాడు సర్వోత్తమ స్థానమును పొందుచున్నాడు. అర్జునా ఎవ్వడు అనన్యచిత్తుడై నిరంతరము నన్ను స్మరించుచుండునో అట్టి ధ్యానపరునకు నేను సులభముగా పొందబడువాడనై ఉన్నాను. నన్ను పొందినవారికి జన్మరాహిత్యము మోక్షము కల్గును. సృష్టిప్రళయములు గూర్చి తెలియజేయుచున్నాను వినుము.

శ్రీభగవానువాచ॥ పాట॥

బ్రహ్మలోకము ప్రాప్తించినను పునర్జన్మ కలుగు
నన్ను పొందినవానికి మాత్రము జన్మరాహిత్యము అర్జునా కల్గునయ్యా
వేయి యుగములు పర్యంతము బ్రహ్మకో పగులు రాత్రి పార్థా
రాత్రింబవళ్ళను తెలిసినవారు తత్వజ్ఞులయ్యా
బ్రహ్మదేవుని పగటికాలమున జీవులుద్భవించు
రాత్రికాలమునజీవులు మూలప్రకృతిలో మునిగి పోవునయ్యా
బ్రహ్మకు పగలురాగానే సృష్టికలుగు రాత్రితో ప్రళయము కల్గునయ్యా

**మా॥** భగవానుని సనాతన స్వరూపము అవ్యక్తం (ప్రకృతి) కంటె పరమాత్మఅతీతుడు, నాశరహితుడు అట్టిపరమాత్మను పొందుటకు ఉపాయమును తెలియజేయుచున్నారు.

శ్రీభగవానువాచ॥ పాట॥

జీవచక్రము పుట్టుచు గిట్టుచు జరుగుచుండు పార్థా
నేను మాయాతీతుడు అవ్యక్తరూపుడు అవినాశుడయ్యా
అవ్యక్తంబును పొందినవారు తిరిగిరారు పార్థా
సకలభూతములు అవ్యక్తంబగు పరమాత్మయందు
జగమంతయు నిండియున్నదిపరమపురుషుని సర్వరూపమయ్యా
అవ్యక్తంబగు పరమపురుషుని అనన్యభక్తిచే పొందగలరు పార్థా

మా॥ భరతకుల శ్రేష్ఠుడవగు ఓఅర్జునా! ఏకాలమందు శరీరమును విడిచి యోగులు మరల తిరిగిరారో, మరియు ఏకాలమందు శరీరమును వదిలిన యోగులు మరల తిరిగి వచ్చెదరో (జన్మించెదరో) అయాకాలవిశేషమును చెప్పుచున్నాను వినుము.

**శ్రీభగవానువాచ॥** **పాట॥**

భారతవీరా! బాగుగా చెప్పెద ముక్తిపొందువిదము
అగ్ని, ప్రకాశము, శుక్లపక్షము, ఉత్తరాయణము పార్థా
శుక్లపక్షము ఉత్తరాయణమున జీవుడు వెడలినను
బ్రహ్మోపాసన చేయుజ్ఞానులు బ్రహ్మమును పొందుదురు
అంధకారము కృష్ణపక్షము అర్జునా వినుమయ్యా
దక్షిణాయమున శరీరము వదిలిన జీవులకు పునర్జన్మ కలుగు
శుక్ల కృష్ణములు శాశ్వతమైనవి అర్జునా ఎరుగుమయ్యా
శుక్ల పక్షము ముక్తినిచ్చును, కృష్ణపక్షము పునర్జన్మను పార్థా కలిగించు
దీనిమర్మమును తెలిసిన యోగి యోగపురుషుడయ్యా
పుణ్యఫలమునుఅతిక్రమించియునాదునిలయము పొందగలరయ్యా
అనన్యభక్తిచే పరమ పదవిని చేరవచ్చును అర్జునా వినుమయ్యా

**మా॥** అర్జునా, మరణసమయమున యోగశక్తినాశ్రయించి మనస్సునిలిపి భక్తినిపెంపొందించి కనుబొమ్మల నడుమ ప్రాణములను బంధించి సర్వజ్ఞుడును పురాణపురుషుడును, సర్వనియామకుడు, సూక్ష్మాతి సూక్ష్ముడును సర్వభర్తయు అగమ్యగోచరుడు స్వప్రకాశకుడు నగు పరమ పురుషునుని ఎవ్వడు లెస్సగా స్మరించుచున్నాడో వాడు నాదివ్యతత్త్వమును పొందగలుగుచున్నారు.

అర్జునా! అగ్ని, ప్రకాశము మరియు శుక్లపక్షము ఉత్తరాయణము అనెడి మార్గములందు, శరీరము వదిలిన బ్రహ్మోపాసకులు బ్రహ్మమునుపొంది తిరిగి రారు. పొగ, రాత్రి, కృష్ణపక్షము, దక్షిణాయనము అంధకారమైన అధోమార్గమును సూచించుచున్నవి. ఇందు శరీరము వదిలిన యోగులు చంద్రాది లోకములను పొంది మరల జన్మింతురు.

**ఓమ్‌తత్ సత్ శ్రీకృష్ణార్పణమస్తు**

# ఓమ్ శ్రీకృష్ణపరబ్రహ్మణేనమ:
# 9.రాజవిద్యా రాజగుహ్యాయోగము

రాజ అను పదము శ్రేష్ఠత్వమును సూచించును. విద్యయనగా విద్యలలోకెల్లా శ్రేష్ఠమైనదివియు, గుహ్యమనగా రహస్యములలోకెల్లా పరమరహస్యమైనది అని అర్థము, అమూల్యమగు అధ్యాత్మబోధవిద్య అన్నిటిలోను ఉత్తమమైనది. రహస్యములన్నింటిలోను పరమరహస్యమైనదగుటచే ఈఅధ్యాయమునకు రాజవిద్యా, రాజగుహ్యాయోగము అని పేరువచ్చినది.

**శ్రీభగవానువాచ॥** **పాట॥**

ఎట్టి జ్ఞానమున ఎల్లదు:ఖములు తీరిపోవగలవో
రహస్యమైనది, ఉత్తమమైనది, పవిత్రమైనది రాజవిద్య పార్థా
యోగవిద్య ధర్మమైనది, సులభమైనది నాశములేనిదయ్యా
ధర్మమునందు శ్రద్ధలేకనే మానవులు ఎప్పుడు జన్మలెత్తుచుందు
సర్వవ్యాప్తమై సమస్తభూతాలు నాయందున్నవయ్యా
నాదుస్వరూపము భూతకోటిని సృష్టించు, పోషించు పార్థా వినుమయ్యా
అంతటా తిరిగే మహావాయువు ఆకాశమందు అమరియుందునటుల
సమస్తభూతాలు నాయందున్నవి సవ్యసాచి గనుమా
ప్రళయ కాలమున సమస్త భూతాలు ప్రకృతియందు లయించు పార్థా
సృష్టికాలమున వాటినినేను బయటపెట్టెదనయ్యా

**మా॥** అర్జునా! అధ్యక్షుడునగు నాసన్నిధాన బలమున ప్రకృతి స్థావర జంగమాత్మక ప్రపంచమును సృష్టించుచున్నది. ఆకారణమముననే జగత్తువానాప్రకారములపరివర్తనమగుచున్నది. సర్వభూతనియామకుడగు నన్ను మూఢులు తిరస్కరించుచున్నారు. వారికి నాశ్రేష్ఠత్వము తెలియదు. వారి ఆశలు అడుగంటినవి. వారికోర్కెలు గొడ్డుపోయినవి. అట్టివారు మోహకరమగు రాక్షసి ప్రకృతి ( అసుర ప్రకృతి) చేజిక్కి చెడిపోవుచున్నారు.

**శ్రీభగవానువాచ॥** **పాట॥**

అర్జునా! మహాత్ములు దైవప్రకృతినాశ్రయించి నన్ను స్మరింతురయ్యా
జ్ఞానయజ్ఞముతో ఉపాసింతురు భజనలు చేతురు నాదుభక్తులయ్యా
క్రతువునేను, యజ్ఞమునేను ఔషదంబును కవ్వడినేనయ్యా
అగ్నినేను, ఆజ్యమునేను, మంత్రమునేను, హోమమునేనయ్యా

నమస్తజగత్తు తల్లి, తండ్రియు, దాతయు నేనయ్యా
ఓంకారంబును వేదమునేను, ప్రభువునయ్యా పార్థా
ప్రళయస్థానము అధారంబును శాశ్వత భీజము నేనయ్యా
ఎండకాయుదును, వానకురియుదును కవ్వడి నేనయ్యా
అమృతంబును, మృత్యువునేను, సత్తు, అసత్తునేనయ్యా
పుణ్యవంతులు, సోమయాజులు యజ్ఞముచే పూజింతురయ్యా
నాదుసేవకులు, నాదుభక్తులు స్వర్గసుఖమును అనుభవింతురయ్యా
కర్మకాండను శరణుపొందుదురు కామదాసులయ్యా
కామదాసులకు జననమరణముల యాతన తప్పదయ్యాపార్థా

శ్లో॥ అర్జునా! అనన్యాశ్చింతయంతోమాం, యేజనా: పర్యుపాసతే।
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్॥

మా॥ అర్జునా ఎవరు ఇతర భావములు లేనివారై నన్నుగూర్చి చింతించుచు ఎడతెగకధ్యానించుచున్నారో ఎల్లప్పుడు నాయందే నిష్ఠగిలిగియుండు అట్టివారియొక్క యోగక్షేమములను నేను వహించుచున్నాను.

నమస్త యజ్ఞములయొక్క ఫలభోక్తను ప్రభువును నేను. ఈవాస్తవమును తెలుసుకొనలేక అజ్ఞానులు చెడిపోవుదురు, పునర్జన్మను పొందుచున్నారు. దేవతలను ఆరాధించువారు దేవతలను పొందుదురు. పితృదేవతలను ఆరాధించువారు పితృదేవతలను ప్రేత భూతములను ఆరాధించువారు ప్రేతభూతములను పొందుచున్నారు. నన్ను ఆరాధించువారు నన్ను పొందుచున్నారు. సమస్త జీవరాశియందున నేను సమానముగ యున్నాను. నాకు ఒకదు ఇష్టుడు మరియొకడు అయిష్టుడు లేడు. భక్తిపూర్వకముగా నన్నుకొలుచువారియందున నేను నాయందువారు విడవకయున్నాము. దుర్మార్గులు, దురాచారి నన్నుకొలిచినను ధన్యుడగును. స్త్రీలు, వైశ్యులు, శూద్రులు పాపజాతులైనను నన్ను భజించిన సేవించిన నన్నుచేరగలరు.

అర్జునా! భక్తితో ఇచ్చిన పత్రము, ఫలమును పార్థా వినుమయ్యా
పువ్వునో, ఉదకము, గంజియో పానకము ప్రీతతో ఇచ్చినను
భక్తుడి ఫలమును ప్రేమతోనేను అరగింతునయ్యా
నీదు తిండితీర్థములు పనులుపాటలు జపతపములయ్యా
యజ్ఞయాగములు దానధర్మములు కృష్ణార్పణముతో సమర్పింపుమయ్యా
అర్పణ భావము ఆశ్రయించుము పాపకర్మమునుండి విముక్తిపొందెదవు
ఓం తత్సత్ శ్రీకృష్ణార్పణ మస్తు

ఓమ్ శ్రీకృష్ణ పరబ్రహ్మణేనమః

# 10 విభూతి యోగము

విభూతి యనగా ఐశ్వర్యము ఈచరాచర ప్రపంచమంతయు భగవంతునియొక్క వ్యక్తరూపమే. కావున అతని విభూతియే అగును. ఈప్రపంచమున భగవానుడు విశేషముగా అభివ్యక్తమైన పదార్థములు గూర్చి వ్యక్తుల గూర్చి వర్ణింపబడిన అధ్యాయమగుటచే దీనికి విభూతియోగమని పేరువచ్చినది. పరమాత్మ అర్జునునితో ఇట్లనెను.

**శ్రీభగవానువాచ॥** **పాట॥**

నా అవతారంబులు దేవగణంబులు ఋషులెరుగరయ్యా
అనురాగముతో ఆనందముతో అర్జునా తెల్పెదను
నన్నుకొలిచినవారికి యిత్తును సద్గుణంబులు పార్థా
సర్వలోకముల ప్రభువును నేను జన్మరహితుడయ్యా
నన్నుతెలిసిన జ్ఞాని మేటిజ్ఞానియు పాపరహితుడయ్యా
తెలివితేటలు, క్షమ, సత్యము, శమ దమములయ్యా
సుఖదు:ఖములు చావుపుట్టుకలు అర్జున నేనయ్యా
తపము ధానము కీర్తి, ప్రకీర్తి, అర్జున నేనయ్య
నాదుమూలముచే ప్రాణికోట్లకు బావంబులు కల్గునయ్యా
సృష్టికంతయు మూలపురుషుడు సవ్యసాచి నేను
సనకాదులు, సప్తఋషులు, అత్రిమునిని అర్జునా నేనయ్యా
వాసుదేవుడను సర్వజగత్తు ప్రభువునయ్యానేను
భక్తితో నాయందేమనసుంచి పూజచేతురు నాదుభక్తులయ్యా
నాకథలుచెప్పుచూ, పాటలు పాడుచూ ధ్యానింతురయ్యా
నిరంతరము ధ్యానముచేసిన భక్తులకిత్తును తత్వజ్ఞానము
భక్తులహృదయమందు జ్ఞానజ్యోతియై ప్రకాశింతునయ్యా

**అర్జునుడు॥ మా॥**

బావా కృష్ణా నీవు పరబ్రహ్మవు,పరమపవిత్రుడు,పురుషోత్తముడు ఆదిదేవుడవు, జన్మరహితుడవు, సర్వవ్యాపకుడవు నీస్వరూపము దేవదానవులకు అగమ్యగోచరము. నిన్నుతెలుసుకొనుటకు ఏఏవిభూతులతో ఈలోకమంతటిని వ్యాపించియున్నావు. నేను తెలుసుకొనవలయును. వాటినన్నింటిని తెలియజెప్పుము. ఓజనార్ధనా! నీఅమృతవాక్యములను ఎంతవినినను నాకుతనివితీరదు. అన్నఅర్జునునితో పరమాత్మ ఇలా అన్నాడు.

శ్రీభగవానువాచ॥ పాట॥

నాదివ్యంబగు విభూతులకు పరిమితిలేదయ్యా
నావిభూతులను కొన్నిచెప్పెద కుంతిపుత్రా వినుమా।
సమస్త ప్రాణుల హృదయంబందున ఆత్మనునేనయ్యా
ఆదిత్యులలో మహావిష్ణువు అర్జునా నేనయ్యా
చండకిరణుడగు సూర్యుడునేను, చంద్రుడునేనయ్యా
వేదములలో సామవేదమును, దేవతలలో ఇంద్రుడునేనయ్యా
ఇంద్రియంబులలో మనస్సును పార్థా నేనయ్యా
రుద్రులలో శంకరుడను, యక్షులలో కుబేరుండునయ్యా
పర్వతములలో మేరుపర్వతము పార్థానేనయ్యా
పురోహితులలో బృహస్పతిని పార్థా నేనయ్యా
మహాఋషులలో భృగుమహర్షిని, నారదుండునయ్యా
శబ్దంబులలో ఓంకారంబును జపయజ్ఞము సవ్యసాచి నేనే
వృక్షంబులలో రావిచెట్టును, సిద్ధులలో కపిలమునిని నేను
నదులయందున గంగానదిని, సముద్రంబునూ సవ్యసాచి నేను
గుర్రంబులలో ఉచ్చైశ్రవమును, ఏనుగులందు ఐరావతమునయ్యా
ఆయుధంబులలో వజ్రాయుధమును, కామధేనువునయ్యా
సర్పములందు వాసుకినేను, నాగులయందు శేషుడునేనయ్యా
జలదేవతలలో వరుణుడునేను, పితృదేవతలలో ఆర్యముడ నేను
దైత్యులయందు ప్రహ్లాదుడును, కాలపురుషుడగు యముడునేనయ్యా
మృగములయందు సింహమునేను, పక్షులయందు గరుడుడు నేనయ్యా
విలుకాండ్రులలో శ్రీరాముడను, ఆదిమద్యాంత సృష్టినేనయ్యా
జలజంతువులలో ముసలినినేను, ఆకాశమందు వాయువునేనయ్యా
సర్వభర్తను, సర్వవ్యాపకుడు, సర్వేశ్వరుడు అర్జునా నేనయ్యా
స్త్రీలయందున పతివ్రతనునేను పాండవమధ్యముడా
మాసంబులలో మార్గశీర్షమును, ఋతువులలో వసంతఋతువయ్యా
యాదవులందు వాసుదేవుడను, మునులయందు వ్యాసుడునేనయ్యా
పాండవులందు అర్జునుడను, కవులయందు శుక్రుడునేనయ్యా
దండనీతిని రాజనీతిని, మౌనమునేను, జ్ఞానమునేనయ్యా
విశ్వమంతయు నాదుస్వరూపంబున ఒక్కింతై ఒదిగియున్నదయ్యా
విభూతియోగము వివరము చెప్పె విశ్వనాధుడయ్యా

ఓం తత్సత్ శ్రీకృష్ణార్పణమస్తు

ఓమ్ శ్రీకృష్ణపరబ్రహ్మణేనమ:

## 11. విశ్వరూప సందర్శనయోగము

అర్జునుని ప్రార్థన ననుసరించి భగవానుడు తనవిశ్వరూపమును అర్జునునకు చూపించెను. ఈ అధ్యాయములో విశ్వరూపముయొక్క వర్ణనలు మరియు విశ్వరూపమునుజూచి అర్జునుడు భగవానుని ప్రార్థించిన స్తోత్రములు కలిగియుండుటచే ఈఅధ్యాయమునకు విశ్వరూప సందర్శనయోగము అనిపేరు వచ్చినది.

**హ॥ మా॥** సకల స్వరూపాలు సర్వేశ్వరుడైతే నేను మరియు నీవు అర్జునుడు అందరూ పరమాత్మ స్వరూపాలే। ఈసంగతి తెలిసిన అర్జునుడు యుద్ధానికి వెళ్ళాడా। లేదా॥

**క॥ మా॥** విశ్వరూపమును చూపవలసినదిగా అర్జునుడు భగవానుని ప్రార్థించుచున్నాడు.

అర్జున ఉవాచ॥ మా॥ ఓ కమల దళనేత్రా! నాపైదయచేసి ఉత్తమ రహస్యమగు అధ్యాత్మ జ్ఞానమును బోధించితివి.దానివలన నా మోహాంధకారము తొలగినది. ఓ కమల పత్రాక్ష! భూతకోటియొక్క ఉత్పత్తి ప్రళయములు నీమహత్త్వమును విస్తారముగా ఆలకించితిని పురుషోత్తమా! నీ విశ్వరూపమును చూడవలెనని నాకు కోరిక కలదు. స్వామీ! అందుకు నేను యోగ్యుడనని నీకు నచ్చినచో ఓయోగనాథా! నీ అవ్యయ స్వరూపమును నాకు చూపించుము.

**శ్రీభగవానువాచ॥ 1. పాట॥**

విశ్వరూపమును చూపెద చూడుము విజయా నీకిప్పుడు
పెక్కువిధముల వన్నెలతోడ వందలాది రూపములు
అదిత్యుల, వసువుల, రుద్రుల గనుమయ్యా
విశ్వజగత్తు నాదేహమునందు అణిగియుండు చూడు
విశ్వరూపమును దర్శింపజాలవు నీ మానుషనేత్రాలు
దివ్యదృష్టిని ఇచ్చెద నీకు నా విశ్వరూపమును చూడుమయ్యా పార్థా

**సంజయ ఉవాచ॥ పాట॥**

రాజరాజ మహారాజా కౌరవరాజా వినుమయ్యా
ఆ యోగీశ్వరుడు విశ్వరూపమును అర్జునునకు జూపె
అనేకంబులౌ ముఖములు నేత్రాలు ఒప్పియున్నవి ఆదిదేవుని యందు
ఆభరణంబులు ఆయుధంబులు అద్భుతంబుగా వెలసియుండెనయ్యా

దివ్యకాంతితో కోటి సూర్యప్రకాశము వెలవడే కృష్ణునిలో
అన్నిదిశల వ్యాపించియుండెను ఆశ్చర్యముతో ఆదిదేవుడయ్యా
విశ్వజగత్తు దేవాది దేవుని శరీరమందున సవ్యసాచి చూచి
శ్రద్ధాభక్తితో శిరస్సువంచి ప్రణామంబులు పార్థుడు చేసెనయ్యా

**అర్జున ఉవాచ॥** **పాట॥**

ఓ శ్రీకృష్ణా! ఓ అనంతరూపా! ఓ విశ్వరూపా! వినుమా!
నీశరీరమందు సర్వదేవతలు సకల ఋషులను సర్వేశ్వరుగంటి
కమలగర్భుడగు బ్రహ్మదేవుని కమలాక్షుని కన్నులారగంటి
ముఖములు నేత్రాలు అనంతరూపాలు ఆదిదేవునియందు
ఆది మధ్యయు, తుదియు లేదునీదు విశ్వరూపమయ్యా
చూపులు భరింప భయము కొలుపు నీదు రూపమయ్యా
ఆది మధ్యాంత రహితుడు నీవు అనంతభుజుడు ఆదిదేవా నీవు
భూమ్యాకాశము అన్ని దిశల నీరూపమే వ్యాపించెనయ్యా
నీదునేత్రాలు భుగభుగమంటూ నిప్పులు గ్రక్కుచుండె
భీష్మద్రోణులు ధార్తరాష్ట్రులు నీకోరలందు అణిగిరి ఓ దేవా!
అగ్నిలోపల మిడతల మాదిరి ధార్తరాష్ట్రులు అంతరించినారు
నీదుమహిమను కంటినేను నీరజాక్ష యిప్పుడు
ముక్తిదాతవు శాశ్వతుండవు ఆదిదేవుడవు అప్రమేయుడవయ్యా
వాయువునీవే, యముడూనీవే, వరుణదేవుడు వాసుదేవా నీవే
చూడజాలను నీదు స్వరూపము భయముకొలుపుచుండె
చక్రము, గదయు కిరీటివై శాంతరూపముతో దర్శనమిమ్ము ఆదిదేవా
మా॥ ఉగ్రరూపము దాల్చిన ఓ జగద్రక్షకా! ఇట్టి భయంకర రూప దారివైన నీవు ఎవ్వరివో దయచేసి నాకు తెలియజేయుము పరందామా!

**అర్జున ఉవాచ॥** **పాట॥**

ముల్లోకంబులు దేవతలందరూ శరణువేడుచుండ్రు
మహాఋషులు సిద్ధులు స్వస్తివాచకంబు పలుకుచున్నారయ్యా
నీదు విశ్వరూపము గగనమునంటుచూ భయముగొల్పుచుండె
ధైర్యములేదు క్షోభకల్గెను నీదు రూపముగాంచి
నదీప్రవాహము పరుగుపరుగున సముద్రంబున చేరునటుల దేవా!

కౌరవసైన్యము చావుమూడిన మిడతలవలె మంటలో పడుచుండె
ఉగ్రరూపముతో భయమునుగొల్పె ఓ ఆదిదేవా నీవూ
కరుణచూపుము కారుణ్యమూర్తి ఓ ఆదిదేవా నీవూ

**శ్రీభగవానువాచ॥** **పాట॥**

లోకమునందు భక్షించుటకై విజృంభించిన కాలపురుషుడయ్యా
నీవు కౌరవులను చంపకయున్న బ్రతకరు నాచేత
శత్రుమర్దనా! శత్రువులజంపి కీర్తి వహింపుము కిరీటినీవయ్యా
ఇంతకుముందే దార్తరాష్ట్రులు నాచేతచచ్చియున్నారయ్యా
కారణమాత్రుడవై నిర్మూలింపుము కౌరవబాంధవులను

**సంజయ ఉవాచ॥ మా॥** ఓ ధృతరాష్ట్ర మహారాజా శ్రీకృష్ణ భగవానుని రూపముగాంచి అర్జునుడు దద్దరిల్లి, గడగడ వణకుచూ చేతులు జోడించి తలొగ్గి, నమస్కరించి డగ్గుత్తికతో ఇట్లు పల్కెను.

**అర్జున ఉవాచ॥** **పాట॥**

ఓ విశ్వేశ్వరా! విశ్వరూపా! ఓ విష్ణుదేవా! వినుమా
హృషీకేశా! సమస్తలోకము నీదుప్రార్థనలు చేయుచున్నారయ్యా
రాక్షసులందరూ తల్లడిల్లుచూ పరుగులిడుచుందురయ్యా
సిద్ధగణంబులు ప్రణుతులు జేతురు నీదుకీర్తిచూచి
విశ్వమంతటా వ్యాపించియున్నావు ఆదిదేవనీవూ
బ్రహ్మకు ఆదికర్తవు సూర్యచంద్రాదుల తేజంబునీవూ

**మా॥** ఓ విశ్వరూపా! నీకు ముందట నమస్కారము వెనుకట నమస్కారము పదివేల నమస్కారములు. నీదు మహిమ తెలియక చనువుతో నోరుజారి మిత్రమా! కృష్ణా! యాదవా! అనిపిలుచుచుంటని. నన్ను క్షమింపుము. చరాచర జగత్తుకు తల్లివి, తండ్రివి, గురుడవు నీవు. నీకు సాటి లేరు. నీవు పరమపూజ్యుడవు. నా అపరాధములు క్షమింపుము. ఓ దేవా చిత్తగించి నీ మామూలు రూపము దయతో చూపింపుము.

**శ్రీభగవానువాచ॥** అర్జునా నా విశ్వరూపమును చూచుట సులభముగాదు. మానవనేత్రాలు చూడజాలవు. నావిశ్వరూపమును గాంచుటకై దేవఋషులు పరితపించుచున్నారు. వేదము, యజ్ఞము, దానము, తపస్సుచేసిన అబ్బునది కాదు. అనన్యభక్తిచే ఆరాధించిన నాభక్తుడు విశ్వరూపమును చూడగలడు.భగవానుడు మామూలురూపము ధరించి అర్జునుని ఓదార్చెను.

**ఓం తత్ సత్ శ్రీకృష్ణార్పణమస్తు**

ఓమ్ శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః

# 12 భక్తియోగము

అనన్యభక్తితో మాత్రమే వాస్తవముగా నన్ను తెలుసుకొనుటకు చూచుటకు, నాయందు ప్రవేశించుటకు వీలగును. కావున దైవకార్యములు ఆచరించుచు దైవభక్తుడవగుము. సంఘరహితుడవై సర్వభూతదయ కలిగియుండుము అని భగవానుడు పల్కెను. వెనుకటి అధ్యాయమున భక్తిని గురించి, భక్తియొక్క స్వరూపమును, భక్తుని లక్షణములను వివిధ అధ్యాత్మికా సాధనములను గురించి విపులముగా తెలియజేయుమని అర్జునుడు భగవానుని ప్రార్థించగా భగవానుడు ఈ అధ్యాయమున విశేషముగా భక్తిని గురించి తెలుపుట వలన ఈ అధ్యాయమునకు భక్తియోగమని పేరు వచ్చినది.

**హా॥ మా॥** భగవంతుని విశ్వరూపమును చూచిన అర్జునుడు అతని సందేహములన్నీ తీర్చుకొని యుద్ధానికి వెళ్ళాడా?

**క॥ మా॥** శ్రీకృష్ణపరమాత్మతో అర్జునుడు ఇలా అంటున్నాడు.

**అర్జునుడు॥ మా॥** బావా కృష్ణా ? ఎల్లప్పుడు నీయందే మనస్సును నిలిపి నిన్ను (సగుణ రూపమును) ఉపాసించుచున్నవారు ఇంద్రియ గోచరముగాని (నిర్గుణరూపమును) అక్షరపరబ్రహ్మమును ధ్యానించు (ఉపాసించెదు) భక్తులలో ఎవ్వరు ఉత్తములు?

**శ్రీభగవానువాచ॥** **పాట॥**

భక్తియోగమును భక్తులగూర్చి బాగుగా చెప్పెదను
నాయందు మనస్సుంచినన్నే ధ్యానించు పార్థా
నాసగుణరూపమును నిత్యయుక్తుడై సేవించు నిష్ఠుడయ్యా
నిర్గుణోపాసకులు కూడా నన్నే పొందగలరు పార్థా
ఇంద్రియముల నిగ్రహించుము ఇంద్రసుతనీవూ
సర్వభూతదయ, సమత్వ భావము కలిగియుండు పార్థా
నిర్దేశింప శక్యము కానిది నిర్గుణోపాసన కష్టసాధ్యమయ్యా
సగుణోపాసన భక్తులు నన్ను చేరగలరు పార్థా
నిరంతరము నన్నే ద్యానించు వారు ఉత్తమ యోగులయ్యా

అచలమైనది అచింత్యమైనది  అర్జునా వినుమయ్యా
పరబ్రహ్మమును ధ్యానించువారునన్ను చేరగలరు
నిర్గుణోపాసన దేహాభిమానికి కష్టసాధ్యమయ్యా
సమస్త కర్మలు నాకు అర్పించి నన్ను శరణుపొందు
నాయందే మనస్సుంచి నన్నే ధ్యానించు నన్ను చేరగలవు!
నాయందు మనస్సుంచి అనన్యచింతనచేయు భక్తులయ్యా
జరామరణ మృత్యురూపమగు సాగరంబును దాటగలరు పార్థా
సాధనక్రమములు  నీకు తెలిపెద బాగుగా వినుమయ్యా
నాయందే మనస్సును బుద్ధిని నిలుపుము సవ్యసాచి నీవు
నాయందు వసింతువు సందేహంబు సవ్యసాచి వలదు
చిత్తము నిలుపుట అలవికానిచో అర్జునా వినుమయ్యా
అభ్యాసయోగము అభ్యసింపుము నన్ను చేరగలవు
అభ్యాసంబు అలివికానిచో అర్జునా వినుమయ్యా
నాకు ప్రియమగు దైవకర్మలు కవ్వడి చేయుమయ్యా
అట్లుచేయుట అర్జునా నీకు అలవడకయున్నా
నన్ను శరణుపొందుము నిగ్రహవంతుడ  సవ్యసాచి నీవు
ఈశ్వరార్పణముగా కర్మల ఫలితంబును అర్పించు పార్థా
ఈశ్వరార్పణముగా కర్మలుచేసిన  కవ్వడి వినుమయ్యా
నీటియందున తామరాకువలె పాపమంటదోయి

హా॥ మా॥  పలువిధములగు అధ్యాత్మిక సాధనలున్నాయని వింటిని. వీటిలో ఏది శ్రేష్టమో తెలియజేయుము నాకు సందేహము అగుచున్నది.

క॥ షా॥  నీ సందేహమును నివారించు మార్గమును శ్రీభగవానుడు తెలియజేస్తున్నాడు.

శ్రీభగవానువాచ॥ పాట॥

అధ్యాత్మిక సాధనంబులు అర్జునా వినుమయ్యా
అర్జునా వినుమా!  జ్ఞానము శ్రేష్ఠము అభ్యాసముకన్నా
జ్ఞానము కన్నా,  ధ్యానము శ్రేష్ఠము, దనుంజయ వినుమా
ధ్యానముకన్నా, కర్మఫలత్యాగము  శ్రేష్ఠము కవ్వడి వినుమయ్యా
కర్మఫల త్యాగమువలన శాంతిలభించును  కవ్వడి వినుమయ్యా

మా॥ పరమాత్మ చెప్పిన అధ్యాత్మిక సాధనలలో ఇదిరహస్యమైయున్నది. వివేకముతో కూడని అభ్యాసముకన్నా జ్ఞానము గొప్పది. శాస్త్రజన్య జ్ఞానముకన్నా అనుభవపూర్వకమైన జ్ఞానము గొప్పది. జ్ఞానవిషయములను తదేక నిష్ఠతో చింతనచేయుట, అనుభూతమొనర్చుకొనుటయే ధ్యానము. ధ్యానాభ్యాసికి ధ్యానకాలమందు మాత్రమే చిత్తము నిర్విషయమై యుండును. త్యాగికి చిత్తము ఎల్లప్పుడు నిర్విషయమై యుండును. కనుకనే ధ్యానముకంటె కర్మఫలత్యాగము శ్రేష్ఠమని చెప్పినారు. భక్తి కొరకు, జ్ఞానము కొరకు, ధ్యానము కొరకు చిత్తశుద్ధి చాలా అవసరం. అది నిష్కామ కర్మయోగము, కర్మఫలత్యాగములచే మాత్రమే లభించుచున్నది. పునాదులు గట్టిగానున్నచో పైన మేడలు స్థిరముగా ఉండును. అందుకే పునాదియైన కర్మయోగము, కర్మఫలత్యాగముల ప్రాశస్త్యమును భగవానుడు వెల్లడించెను.

భక్తునియొక్క లక్షణములు భగవానుడు ఇలా తెలియజేస్తున్నారు.

**శ్రీభగవానువాచ॥** **పాట॥**

భక్తిలక్షణాలు బాగుగా తెల్పెద పార్థా వినుమయ్యా
ఏప్రాణిని ద్వేషింపడు కరుణ, కలిగియుండు పార్థా
సుఖదు:ఖములు సమానంబుగాచూచు
ఓర్పరితనము మనోనిగ్రహము కల్గియుండు పార్థా
అహంకారము మమకారాదులు అర్జునా వద్దయ్యా
సంయమవంతుడు దృఢనిశ్చయుడు నాదు భక్తుడయ్యా
శుచిత్వంబు కల్గియుందురు, కార్యసాధన భక్తులకుండునయ్యా
సత్యము, ధర్మము, ప్రేమ, అహింస భక్తులకుండునయ్యా
కోరకలేక శోకములేక స్థిరబుద్ధివాడు నాదుభక్తుడయ్యా
శత్రుమిత్రులను శీతోష్ణంబుల సమానంబుగా చూచు చూడు
గృహాదులందు ప్రీతిలేకను సంసారంబుల సంకెళ్ళ వీడునయ్యా
క్రోధము, భయము, లేనివారు నాకుభక్తులయ్యా
భక్తులెప్పుడు ప్రాణహింసలు పార్థా చేయురయ్యా
శ్రద్ధతోడను నా అమృత ధర్మాలు ఆచరింతురు పార్థా
భగవంతుడు భక్తియోగమును అర్జునకు తెల్పెనయ్యా

ఓమ్ తత్సత్ శ్రీకృష్ణార్పణమస్తు

ఓమ్ శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః

# 13. క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగయోగము

క్షేత్రమనగా శరీరము. క్షేత్రజ్ఞుడనగా ఆత్మ. జ్ఞానము, జ్ఞేయము వీటియొక్క స్వభావములు తెలుపు అధ్యాయమగుటచే దీనికి క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగమని పేరు వచ్చినది.

**అర్జునుడు.** **మా॥** ఓకేశవా! ప్రకృతియనగా పురుషుడనగా, క్షేత్రమనగా, క్షేత్రజ్ఞుడనగా, జ్ఞానమనగా, జ్ఞేయమనగా ఏమిటోతెలియగోరుచున్నాను. వీటి వివరములు తెలియజేయుము పరంధామా!

**శ్రీభగవానువాచ॥** **పాట॥**

శరీరంబును క్షేత్రంబని సవ్యసాచిగనుమా
ఈక్షేత్రంబును ఎరిగిన వారు క్షేత్రజ్ఞులయ్యా
క్షేత్ర క్షేత్రజ్ఞుల తెలుసుకొనుటయే జ్ఞానమందురయ్యా
క్షేత్రముయొక్క ఆకారాదులు వికారాదులయ్యా
పరిపరి విధములు గా ఋషులు చెప్పినారు
బ్రహ్మసూత్రములు సయుక్తికముగా చెప్పుచున్నవయ్యా
పంచభూతములు, అహంకారము, ఇంద్రియంబులైనా
ఇచ్ఛా, ద్వేషము, మూలప్రకృతి, మనస్సు, బుద్ధి పార్థా
శబ్దాది విషయాలు సుఖ దుఃఖములు ధారణశక్తి పార్థా
క్షేత్రముయొక్క ఆకారాదులు వికారాదులు అర్జునా చెప్పితిని
జ్ఞానగుణంబులు బాగుగా చెప్పెద అర్జునా వినుమయ్యా
పొగడ్తలొద్దు, డంబమువద్దు, హింసవద్దు పార్థా
ఓర్పును కలిగి నిజాయితీ శుచిత్వంబును స్థిరభావముండు
మౌనముచేయుము గురుసేవను గుర్తునుంచుకొనుము
విషయవిరక్తిని కల్గియుండాలి వైరాగ్యముతో విజయా నీవెప్పుడూ
ఆలుబిడ్డలు, మమకారాదులు మోహచింత వదులు
జన్మమృత్యువు, సంసార దోషము పరిశీలించుమయ్యా
మంచిచెడ్డలు సంధించినప్పుడు సమచిత్తముతో సవ్యసాచి మెలుగు
చిల్లర చింతలు లేక యుండుము ఏకాంత వాసముతో నుండు
నిరంతరము ఆత్మ జిజ్ఞాస, తత్వశోధన కలిగియుండు పార్థా

మా॥ అర్జునా! ఇంతవరకు చెప్పినది జ్ఞానము. ఇందుకువ్యతిరేకమైనదంతయు అజ్ఞానము. దేనిని తెలిసి మోక్షమును పొందుదురో అట్టి తెలియదగిన జ్ఞేయ వస్తువును చెప్పుచున్నాను. అది పరబ్రహ్మము, దానికి ఆదిలేదు.అంతములేదు. సత్తు అనిగాని అసత్తు అనిగాని చెప్పవీలు లేదు. అపరబ్రహ్మము యొక్క కాళ్ళు, చేతులు, చూపులు, తలలు ముఖములు, చెవులు సర్వే సర్వత్ర నిండియున్నవి. అది సర్వ వ్యాపకము అపరబ్రహ్మ తత్త్వము ఇంద్రియాలతో గుణములతో కలిసినట్లుండియు కలియదు. గుణరహితమై గుణములను అనుభవించును.

**శ్రీభగవానువాచ॥ పాట॥**

పరబ్రహ్మతత్త్వమును బాగుగా చెప్పెద పార్థా వినుమయ్యా
సమస్త భూతముల వెలిగానున్నది లోపలనున్నదయ్యా
సూక్ష్మమైనది అసాధ్యమైఉన్నది అర్జునా వినుమయ్యా
దూరమైఉన్నది దగ్గరైఉన్నది ధనుంజయ వినుమా
జ్యోతులందున మహాజ్యోతియై జ్ఞానమయమై జ్ఞేయరూపమయ్యా
సర్వదేహముల హృదయంబందున పరబ్రహ్మము యుండు
క్షేత్రమనగా, జ్ఞానమనగా, జ్ఞేయమనగా సంక్షేపముగా సవ్యసాచి చెప్పితి
నా భక్తులెల్లరు బ్రహ్మతత్వమును పార్థా పొందుదురు
ప్రకృతి, పురుషులకు ఆదిలేదు అనాదితత్త్వమయ్యా
రాగము, వికారాదులు త్రిగుణంబులు ప్రకృతిలో పుట్టె
ఇంద్రియాలకు కారణకర్త ప్రకృతి యని ఎరుగుమోయి పార్థా
మంచి చెడు జన్మలెత్తుట గుణసాంగత్యమే గుర్తునుంచుకొనుమా

**మా॥** అంటియునంటక శరీరమున ఉండు పురుషుని సాక్షి అనియు అనుమోదకుడనియు భర్త, భోక్త, మహేశ్వరుడనియు పరమాత్మ అనియు చెప్పుదురు. ఈవిధముగా క్షేత్రజ్ఞ పురుషుని గురించియు క్షేత్రప్రకృతిని గురించియు తెలుసుకొనినవాడు తిరిగి పుట్టడు. దేహమందుండెడి ఈఆత్మను శుద్ధబుద్ధి సహాయంతో కొందరు ధ్యానమొనర్చి దర్శింతురు. కొందరు జ్ఞానయోగముచేత మరికొందరు కర్మయోగముచేతను దర్శించెదరు. అనుష్ఠించుటకు అసమర్థులైనవారు తెలిసిన పెద్దల వలన తెలుసుకొని ఉపాసింపవచ్చును. వాయువు ఆకాశమంతట ఆవరించియు అంటనట్లు ఆత్మ దేహమంతటా వ్యాపించియు అంటుటలేదు. సూర్యుడు సమస్తలోకమును ప్రకాశింపజేయును. క్షేత్రజ్ఞుడు ఆత్మదేవుడు అన్నిశరీరములు ప్రకాశింపజేయును.

**ఓమ్ తత్సత్ శ్రీకృష్ణార్పణమస్తు**

**ఓమ్ శ్రీకృష్ణపరబ్రహ్మణేనమ:**

## 14 గుణత్రయ విభాగయోగము

సత్వగుణము రజోగుణము, తమోగుణములు వీటిస్వభావములు అవిజీవుని ఏప్రకారముగా బందించునది జీవునకు ఏఏఫలితములు కలుగుచేయునది గుణాతీతునకు జీవన్ముక్తినిగురించియు విశదముగా తెలుపుటపలన ఈఅధ్యాయమునకు గుణత్రయ విభాగయోగము అని పేరువచ్చినది.

**శ్రీభగవానువాచ** **॥పాట॥**

అర్జునా నీకొరకై నేనుముక్తినిచ్చెడి జ్ఞానముచెప్పెదనూ
ఇట్టిజ్ఞానమున మహాఋషులు మోక్షమొందిరయ్యా
ప్రకృతినాకు ప్రవేశస్థానము అందు గర్భబీజమును ఉంచెదను
ప్రకృతినుండి సమస్తభూతాలు ఉత్పన్నమైనవి పార్థావినుమయ్యా
సర్వభూతాలకు ప్రకృతితల్లి బీజదాతను తండ్రిని నేనయ్యా
ప్రకృతినుండి సత్వము రాజస తమోగుణాలు ఉద్భవించినాయి
దేహమునందు జీవాత్మను మూడుగుణాలు బంధించునయ్యా
సత్వగుణము నిర్మలమైనది నిర్ధోషమైనది సవ్యసాచి వినుమా
సత్వగుణము సుఖాసక్తిని జ్ఞానము కల్గించునయ్యా
సత్వగుణంబు వృద్ధికలిగెడి సమయమందు పార్థా
దేహము బాసిన దేహధారికి పుణ్యలోకము ప్రాప్తించుపార్థా
రజోగుణంబు రాగాత్మకమై ఆసక్తిని ఆశను కల్గించు
రజోగుణంబు వృద్ధికలిగెడి సమయమందు పార్థా
దేహముబాసిన దేహధారికి పుట్టును కర్మాసక్తులిండ్ల
రజోగుణంబుచే లోభము, లంపట, అత్యాశ కల్గునయ్యా
తమోగుణముచే జ్ఞానమును కప్పును జీవులబందించు
తామసునికి సోమరితనము నిద్ర మోహంబుకల్గునయ్యా
తామసగుణము వృద్ధిచెందెడి సమయమందు పార్థా
దేహమువదిలిన దేహధారికి పశుపక్ష్యాదులై జన్మింతురయ్యా
మూడుగుణంబులు మనుష్యునియందు తిరుగుచుండనయ్యా
గుణములతప్ప వేరొక కర్తగాదు కర్వడి వేరులేదయ్యా
సంక్రమించిన గుణాలనుబట్టి బుద్ధికలుగుచుండునయ్యా

మా॥ అర్జునా! రజోగుణ, తమోగుణముల అణిచివైచి సత్త్వగుణము ఒకప్పుడు పైకొనును. ఒకప్పుడు సత్త్వతమోగుణముల నదిమి రజోగుణము పైచేయి యగును. మరొకప్పుడు సత్త్వ రజస్సులను అణగద్రొక్కి తమోగుణము పెచ్చుపెరుగుట కలదు. సత్వగుణమువలన జ్ఞానము రజోగుణమువలన లోభము తమోగుణమువలన అజ్ఞానము కలుగును. సాత్త్వికకర్మవలన నిర్మలమగు ఫలము లభించును. రాజసిక కర్మల వలన దు:ఖము కల్గును. తామసిక కర్మయొక్క ఫలము అజ్ఞానము. గుణములు తప్ప వేరొక కర్తలేదని తానాగుణములకు సాక్షి అనియు తెలుసుకొన్నవాడు నాస్వరూపభూతుడగును. జన్మములకు కారణములగు ఈమూడు గుణములను అతిక్రమించిన జీవుడు జన్మ మృత్యు వార్థక్య దు:ఖములనుండి విడివడి మోక్షమును బడియ చున్నాడు.

అర్జున ఉవాచ॥ మా॥ దేవా! ఈమూడు గుణములను దాటినవాని లక్షణములెట్టివి? వానినడవడిక ఎట్టిది? వీటిని దాటెడి విధానమెట్టిది.

**శ్రీభగవానువాచ** ॥ **పాట**॥

మూడుగుణాలు సాధించిన యాముఖ్యుని దెల్పెదను
త్రిగుణాతీతుడు ద్వేషింపడు కోరికలు కోరడయ్యా పార్థా
త్రిగుణాలకు చంచలబొందదు త్రిగుణాతీతుడయ్యా
సుఖదు:ఖములు సమబుద్ధితో చూచునయ్యా
మట్టి రాయి బంగారంబున వ్యత్యాసబుద్ధిని ఉంచదయ్యా పార్థా
సర్వకర్మ పరిత్యాగి గుణాతీతుడు శాంతనిష్టుడయ్యా
కలతచెందని భక్తియోగముతో నిత్యము నన్నేధ్యానించు
గుణాతీతుడు బ్రహ్మస్వరూపము పార్థా పొందునయ్యా
అమరంబును అవ్యయంబును శాశ్వత ధర్మమయ్యా
శాశ్వతస్థానము బ్రహ్మస్వరూపము అర్జునా నేనయ్యా
అమృతస్థానము అనందధామము భక్తుడు పొందగలడు పార్థా

మా॥ గుణకల్లోలములందు త్రిగుణాతీతుడు ఉదాసీనుడివలెయుండి చలింపక ఇదిఅంతయు గుణవ్యాపారము పొమ్మని స్థిరమైయుండును. సర్వసంగపరిత్యాగియై ఏకముఖమైన భక్తియోగముతో నన్నుసేవించుచున్నవాడు బ్రహ్మస్వరూపమును పొందుచున్నాడు

**ఓమ్ తత్‌సత్ శ్రీకృష్ణార్పణమస్తు**

## ఓమ్ శ్రీకృష్ణపరబ్రహ్మణే నమః
## 15 పురుషోత్తమ ప్రాప్తియోగము

క్షర అక్షర పురుషుల కన్నా వేరై ఉత్తముడై నందున పరమాత్మకు పురుషోత్తముడు అని పేరు. పురుషోత్తముడగు పరమాత్మయొక్క స్వరూపమేమి? అతడెట్టివాడు. అతనిని పొందుటకు మార్గమేమి? పొందుటవలన కలుగు ఫలితము మొదలగు విషయములు తెలుపుటవలన ఈఅధ్యయమునకు పురుషోత్తమ ప్రాప్తియోగమని పేరువచ్చినది.

**శ్రీభగవానువాచ ॥ పాట॥**

సంసారమనునది అశ్వత్థ వృక్షము సవ్యసాచి వినుమా
అశ్వత్థమనిన రేపటి వరకు నిలకడలేదు, నాశమొందదయ్యా
జీవులు దీని కొమ్మలు, అధోముఖులై క్రిందికి పాఱినవి
ఆకులే వేదాలు మూలమే బ్రహ్మము కొమ్మలు జీవులయ్యా
శబ్దాది విషయాలు చిగుళ్ళాయెను, గుణములచేత పెరిగె కొమ్మలయ్యా
దీనికొమ్మలు జీవకోట్లుగా క్రిందికి మీదికి వ్యాపించినాయి
దీని ఊడలు పాపపుణ్యాలై మనుష్యలోకమున నాటుకొని పోయే
సంసారవృక్షము తెలియుట సాధ్యపడదు గోచరింపదయ్యా
దీనికి ఆది, మధ్యాంతము, అర్జునా లేదు ధృడముగా నుండునయ్యా
అశ్వత్థ వృక్షము వైరాగ్యము మనెడు ఆయుధంబుచే నరకవలయు
సృష్టిచక్రమును చలాయించెడు ఆదిపురుషుని సవ్యసాచి గనుమా
ఆదిపురుషుడగు నన్ను స్మరించిన బ్రహ్మపదమును చేరునయ్యా
అభిమానంబు ఆసక్తివద్దు మోహమువలదయ్యా
కోరికలేక సుఖదు:ఖములు దాటినవారు కవ్వడి వినుమయ్యా
పండితులెప్పుడు అధ్యాత్మ జ్ఞానముచే నన్ను చేరగలరు
నాపరంధామము స్వయంప్రకాశము సవ్యసాచి వినుమా
సూర్యచంద్రులు అగ్నిజ్యోతులు ప్రకాశింపచేయజాలరు
నాఅంశమే మానవలోకమున జీవుడందురయ్యా
ప్రకృతిలోని ఇంద్రియంబులను ఆకర్షించును పార్థా
దేహానికి ప్రభువొకజీవుడు శరీరంబును దాల్చునప్పుడు పార్థా
పుష్పగర్భమునున్న గంధంబున్ను వాయువుగొంపోవురీతిగా

అర్జునా! మా॥ జీవుడు శరీరమును వదులునప్పుడు దాల్చునప్పుడు పుష్పగర్భమున గంధంబును వాయువు కొనిపోవురీతిగా ఇంద్రియంబుల, వాసనాదులను, శరీరంబును జీవుడు కొనిపోవును. దేహమును వీడుచున్నను దేహమందున్నను గుణములతోకూడి విషయానుభవము ఒనర్చుచున్నను ఈజీవాత్మ మూఢులకు అగోచరమైయున్నాడు. జ్ఞానులు మాత్రము తెలియకల్గుదురు. యోగులు ప్రయత్నించినచో తనలోని ఆత్మను చూడగల్గుదురు. చిత్తశుద్ధిలేనివారు ఎంతప్రయత్నించినను చూడలేరు ఆత్మను.

**శ్రీభగవానువాచ** **॥ పాట॥**

జగతిని భాసించు సూర్యచంద్రుల వెలుగును నేనయ్యా
భూమియందున ప్రవేశింతును భూతరాశిని ధరింతునయ్యా
అమృతకిరణము చంద్రుడనై పోషింతును పంటలనయ్యా
సర్వప్రాణుల శరీరమందు జఠరాగ్నియై సవ్యసాచి యుందు
భక్ష్య భోజ్య చోష్యంబుల ఎల్లను జీర్ణము చేయుదునయ్యా
సర్వభూతముల హృదయంబందున అంతరాత్మయై వెలుగుచుందునయ్యా
వేదమువలన తెలుసుకొందురు వేదాంతకర్తని వేదవేత్తనయ్యా
లోకమునందు క్షర అక్షర పురుషులిద్దరు అర్జునా గలరయ్యా
నశించుపోయె సర్వభూతాలు క్షరపురుషులయ్యా
నాశనమొందని మాయాశక్తి అక్షరపురుషుడు అర్జునా వినుమయ్యా
క్షర అక్షర పురుషులగాక ఉత్తమ పురుషుడు పరమాత్మ పార్థా
నాశరహితుడు మూడులోకాల ప్రభువగువాడు భరించువాడయ్యా
భరించువాడు భగవంతుడు పురుషోత్తముడయ్యా
మూఢబుద్ధిని వదిలినవారు పురుషోత్తమునిగా తెలుసుకొందురయ్యా
మిగుల గోప్యమగు శాస్త్రము పల్కితి సవ్యసాచినీతో
దీనినెరిగినవాడు బుద్ధిమంతుడు బుద్ధిశాలియు కృతార్థుడయ్యా

**మా॥** అర్జునా! సనాతనమైన నాఅంశమే మానవలోకమున జీవుడనబడును. ప్రకృతిలోని ఆరు ఇంద్రియములు జ్ఞానేంద్రియములు మనస్సును ఆకర్షించుచున్నాడు. మనస్సు సహాయంతో శబ్దాది విషయములు అనుభవించుచున్నాడు.

**ఓం తత్సత్ శ్రీకృష్ణార్పణమస్తు.**

## ఓమ్ శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః
## 16. దైవాసుర సంపద్విభాగ యోగము

దైవసంపద యనగా దైవసంబంధ గుణరాశి అనియు అసురసంపద యనగా రాక్షస గుణములు, దుర్గుణరాశి అనియు అందురు. ఈరెండింటిని విపులముగా తెలియజేయుటచే దీనిని దైవాసుర సంపద్విభాగ యోగమనిరి.

**పా॥ వా॥** పురుషోత్తముడు ఇన్నివిధాలుగా అర్జునునికి తెలియజేస్తున్నారు. ఇప్పటికి యుద్ధానికి వెళ్ళాడా! లేదా!

**క॥ మా॥** లేదు. పరమాత్మ పార్థునితో దైవసంబంధ గుణరాశిని తెలియజేస్తున్నారు.

**శ్రీభగవానువాచ** **॥ పాట॥**

దైవసంబంధ పురుషుల జెప్పెద ధనంజయ వినుమా
నిర్భయత్వము అంతఃకరణము చిత్తశుద్ధి కలిగియుండు
జ్ఞానముతోడ యోగనిష్ఠను కలిగియుండురయ్యా
యజ్ఞము దానము వేదాధ్యయనము, తపస్సు కల్గియుండు
ఋజువర్తనము, అహింస, సత్యము కల్గియుండురయ్యా
కోపములేక త్యాగబుద్ధితో సవ్యసాచి యుండు
కొండెము చెప్పరు భూతదయయు కల్గియుండురయ్యా
విషయలోలత్వములేకయుండురు మృదుస్వభావముతోడ
బిడియము లేక చపలము లేక ఓరిమితో యుందురు
గట్టితనమును దిట్టతనమును పవిత్రత కల్గియుండురయ్యా
ద్రోహరాహిత్యము గర్వశూన్యత కల్గియుండురయ్యా
ఈపైగుణములు దైవసంపదలో పుట్టినవారికి పార్థా కల్గునయ్యా
దైవీసంపద మోక్షమునిచ్చును అసురసంపద బంధమునిచ్చునయ్యా
చింతింపకుమా! దైవసంపన్నుడు అర్జునా నీవయ్యా
లోకములందలి ప్రాణులన్నియు రెండుజాతులయ్యా
ఇంతవరకు దైవజాతిని అర్జున చెప్పితిని అసురజాతి చెప్పెద వినుమా
అసురజాతి దంబము, దర్పము, అభిమానంబు కల్గియుండురయ్యా
క్రోధముతోడ బిరుసుతనమును అవివేకము కల్గియుండురయ్యా

అసురజాతికి ధర్మముండదు, శుభ్రత యుండదయ్యా
అసురజాతికి ఆచారముండదు సత్యముండదయ్యా
అసురజాతికి దేవుడులేడు శాస్త్రములేదని సవాలేయగలరు
స్త్రీ, పురుషుల కామ సంబంధము సృష్టికి మూలమని వారివాదనయ్యా
నాస్తిక ధోరణి కల్గియుందురు భ్రష్టాత్ములయ్యా
నీచ బుద్ధులు, ప్రపంచహాని పార్థా చేయుదురు
కోరికలతో అభిమానంబుతో అవివేకముతో అసురజాతయ్యా
అహంకారము, అసూయపరులై పశుబలమును ప్రదర్శింతురయ్యా
కామభోగాలకు మించిన భాగ్యము వేరులేదు యనుచు
అన్యాయముతో ద్రవ్యార్జన అర్జున చేయుదురు
అసురజాతి ఇంతధనమును సంపాదించితిని కోటీశ్వరుడనుచు
శత్రువుల నెల్లను సంహరించితి బలవంతుడు నేనచు
అసురజాతి యజ్ఞము చేసెద దానము చేసెదనని విర్రవీగుచుంద్రు
అసురజాతి ఉత్తమ కులమున పుట్టితి ననుచు విర్రవీగుచుంద్రు
పలురకాల చిత్త విభ్రాంతి మోహంబును కల్గియుందురయ్యా
కామభోగముల విషయదాసులై నరకకూపమున కూలిపోదురయ్యా
విర్రవీగుచూ ధనమదాంధులు అసురుజాతయ్యా
క్రూరాత్ములు అసురయోని చక్రమున తిరుగుచుందురు
బలము, క్రోధంబు కలిగి కామపరులు అసురజాతయ్యా
వారియందున ఇతరుల యందున అంతరాత్మను ఎరుగలేరు
నన్నుఎరుగక తిరస్కరింతురు అసురజాతయ్యా
కామ, క్రోధ, లోభంబులు మూడు నరకద్వారాలయ్యా
మానవజన్మను నరకద్వారాలే సర్వనాశనము చేయునయ్యా పార్థా
నాశనమగు నరకద్వారాలు నరుడు వదలవలయునయ్యా
తనను తాను కాపాడుకొంటేను మోక్షమార్గమేగునయ్యా
శాస్త్ర పద్ధతిని అతిక్రమించియు మనస్సు నచ్చినట్లు చేయరాదు పార్థా
శాస్త్ర పద్ధతిని అతిక్రమించిన సిద్ధియులేదు, సుఖములేదు పార్థా
అర్జునా! నీకు శాస్త్రప్రమాణము శాస్త్రము చెప్పినరీతి చేయుమయ్యా

**ఓమ్ తత్ సత్ శ్రీకృష్ణార్పణమస్తు**

## ఓమ్ శ్రీకృష్ణపరబ్రహ్మణేనమ:

## 17. శ్రద్ధాత్రయ విభాగయోగము

శ్రద్ధ మూడువిధములు ఏఏశ్రద్ధ గలవానికి లక్షణములు ఏవిధముగా నుండునో ఈఅధ్యాయమున తెలుపుటచే దీనికి శ్రద్ధాత్రయ విభాగయోగమని పేరు వచ్చినది. భగవానుడు శ్రద్ధలగురించియు అరాధన, శాస్త్రము, తపస్సు, మూడువిధాల ఆహారము, యజ్ఞము, దానము, ఓమ్ తత్ సత్ అనుమంత్రముయొక్క వివరణ ఈఅధ్యాయమున తెలియజేసినారు. వెనుకటి అధ్యాయములో మనస్సుకు వచ్చినట్లు కర్మలను చేయరాదనియు శాస్త్రమును ప్రమాణముగా పెట్టుకొని శాస్త్రముచెప్పిన విధముగా చేయదగిన కర్మలు చేయువలయునని చెప్పినారు. అందులకు అర్జునుడు శ్రీకృష్ణపరమాత్మతో శాస్త్రమును గురించి ఈవిధంబుగా ప్రశ్నించుచున్నాడు.

**అర్జున ఉవాచ॥** పురుషోత్తమా! శాస్త్రనియమములను విడిచి కేవలము శ్రద్ధతో పూజాదికములొనర్చుచున్నారో వారినడవడిక దేనికి చెందినది? సాత్త్వికమా? రాజసమా? తామసమా? చెప్పినన్ను కృతార్థుని చేయుము.

**శ్రీభగవానువాచ** **॥ పాట॥**

మనుష్యులయందు మూడు విధాల శ్రద్ధను తెల్పెద వినుమా
ప్రాణులకెల్ల పూర్వముచేసిన కర్మనుబట్టి శ్రద్ధకలుగునయ్యా
ప్రకృతిరీతిగా శ్రద్ధయుండును శ్రద్ధలేకను అర్జునలేరయ్యా
ఎట్టిశ్రద్ధ యుండునో అట్టిభావ సంపద కలిగియుండు పార్థా
సాత్త్వికులు, దేవతా పూజలు, దైవధ్యానము చేయుచుందురయ్యా
రజోగుణస్థులు యక్ష, రాక్షసపూజలు చేతురయ్యా
తమోగుణస్థులు ప్రేత, భూతములను పూజింతురయ్యా
కామరాగములు కలిగియుందురు అర్జున రాజసులు
శాస్త్రమునలేని తపములు ఘోరపూజలు సల్పుచుందురయ్యా
ఇంద్రియాలకు అంతరాత్మయగు అర్జునా నాకయ్యా
లంపటకలిగింతురు కటిక తపస్సులు చేసి అసురజాతయ్యా
ప్రాణులకెల్లా గుణభేదాలతో ఆహారంబు అంటిపెట్టియుండు

అరోగ్యంబు ఆయుస్సు, బలమునిచ్చెడి సాత్త్విక ఆహారము
సుఖమును ప్రీతిని పెంపొందించే ఆహారము తిందురు సాత్త్వికులయ్యా
ఉప్పు, కారము, పులుపు, చేదు ఎక్కువై తిందురు అర్జునా రాజసులు
అతివేడియు దప్పికకలుగు దు:ఖమునిచ్చెడి తిండి తిందురయ్యా
చల్లబడినది రసహీనంబై, చద్దిబడినది తామసులాహారము
పాసిపోయినది, ఎంగిలైనది, నిషిద్ధమైనది తామసులాహారము
మూడువిదాల యజ్ఞముచెప్పెద అర్జునా వినుమయ్యా
ఫలమాశింపక శాస్త్రరీతిగా చేసెడి యజ్ఞము సాత్త్వికమయ్యా
ఫలమాశించియు మెప్పుకొరకు చేసెడి యజ్ఞము రాజసయజ్ఞమయ్యా
శాస్త్రములేదు, మంత్రములేదు అన్నదానము అర్జునలేకయ్యా
ద్రవ్యత్యాగమును శ్రద్ధాభావములేక చేయుట తామసయజ్ఞమయ్యా
మూడువిధాల తపస్సులచెప్పెద సవ్యసాచి వినుమా
దేవత, బ్రాహ్మణ, గురువుల పెద్దల పూజించుట పార్థా వినుమయ్యా
శుచిత్వము, సరళత్వము, బ్రహ్మచర్యము అర్జునా వినుమయ్యా
చెప్పినవన్నియూ శరీరతపస్సులు సవ్యసాచి గనుమా
సత్యముగను ప్రియముగను హితముగా పల్కుటయు
వేదాధ్యయనము చేయుచుండుట వాగ్రూపతపస్సు
ప్రసన్నత, ప్రశాంతము, మౌనము గానుండుట
హృదయశుద్ధి, సంయమము, మానసికతపస్సయ్యా
ఉత్తమశ్రద్ధతో ఫలమునుకోరక చేయుతపస్సు సాత్త్వికమయ్యా
కీర్తి ప్రతిష్ఠలకు ఆడంబరములకు చేయుతపస్సు రాజసంబుపార్థా
తనకు పరులకు సంకటమిచ్చు సవ్యసాచి వినుమా
మొండిపట్టుదలతో చేసెడియజ్ఞము తామసంబు పార్థా
తామస, రాజస యజ్ఞంబులకు ఫలితములేదయ్యా
మూడువిధాల దానముగూర్చిచెప్పెద వినుమయ్యా
ఫలమాపింపక, దానముచేయుట సాత్త్వికంబు పార్థా
దేశ, కాల, పాత్రను వెరిగి దానముచేయుట సాత్త్వికమయ్యా
ఫలమాపించి నిర్బంధముతో చేసెడిదానము రాజసంబు పార్థా
తిట్టుకొనుచు, వెట్టికిచేసెడి దానము తామసంబు పార్థా

**హా॥మా॥** ఓమ్ తత్‌సత్‌ను చెప్పుచుందురు వాటి అర్థమును వివరముగా తెలియజేయుము.

**క॥ మా॥** శ్రీకృష్ణపరమాత్మ ఓమ్‌తత్‌సత్ అనుమంత్రముయొక్క వివరణను పార్థునికి తెలియజేస్తున్నారు వినుము.

**శ్రీభగవానువాచ** **॥ పాట॥**

అర్జునా ఓమ్‌తత్‌సత్ అను మూడుపేర్లతో నున్నవాడునేనే
ఓమ్ తత్‌సత్‌లు బ్రహ్మమును చూపు మూడు సాంకేతాలయ్యా
బ్రాహ్మణులు, యజ్ఞంబులు, వేదాలు బ్రహ్మ వలనకలిగే
బ్రహ్మజ్ఞానులు పెద్దలు చేసెడి తపోయజ్ఞములు సవ్యసాచివినుమా
ఓంకారముతో ప్రారంభింతురు తపోయజ్ఞములు పార్థావినుమయ్యా
ముముక్షువులు తత్‌అనెడి బ్రహ్మవాచకము ఉచ్చరింతురయ్యా
సత్ అను పదము సత్తా లేదా సాధువాచకంబు సవ్యసాచివినుమా
ఉత్తమ కర్మలకు పర్యాయపదము సత్ వాచకంబు పార్థా
యజ్ఞము తపము దానము సంబంధనిష్ఠను సత్ అందురయ్యా
అశ్రద్ధతో వ్రేల్చెడి యజ్ఞము అర్జునా వినుమయ్యా
అశ్రద్ధతో చేసెడి తపస్సు దానము అసత్తు అందురయ్యా
అశ్రద్ధతో చేసెడి యజ్ఞములు దానతపస్సులు సవ్యసాచి వినుమా
ఇహలోకంబున పరలోకంబున **ఫలితము లేదయ్యా**

**మా॥** ఓమ్‌తత్‌సత్ అనునవి బ్రహ్మమును చూపెట్టెడి మూడుసంకేతములని జ్ఞానులు చెప్పెదరు. బ్రహ్మవలన బ్రాహ్మణులు వేదములు, యజ్ఞములు ఉత్పన్నమైనవి. అందువలన బ్రహ్మజ్ఞానులగు పెద్దలు తాముచేసెడి శాస్త్రోక్తములగు తపోయజ్ఞదానాదికములగు కార్యములను ఓంకార శబ్దోచ్చారణతో ప్రారంభింతురు. ముముక్షువులు తత్ అనెడి బ్రహ్మవాచకమును ఉచ్చరించి యజ్ఞదానతపస్సులు అచరింతురు. సత్ అనెడి పదము సత్తా వాచకముగను సాధువాచకముగను ఉత్తమకర్మమునకు పర్యాయపదముగాకూడ ఈశబ్దమును వాడుదురు. యజ్ఞమునకు తపస్సుకు దానమునకు సంబందించిన నిష్ఠనుకూడ సత్‌అనియే చెప్పుదురు.

**ఓమ్ తత్‌సత్ శ్రీకృష్ణార్పణమస్తు**

ఓమ్ శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః

# 18 మోక్షసన్న్యాస యోగము

మోక్షమనగా విడుదల. సంసారికా దుఃఖములనుండి జరామరణములనుండి విడుదల. బంధవిముక్తి అని భావము. అట్టి బంధవిమోచన రూపమగు కైవల్యము త్యాగముచే లభించును. త్యాగమనినను, సన్న్యాసమనినను రెండును ఒకటియే. త్యాగమనగా దృశ్యభావనాపరిత్యాగము. సర్వసంగ పరిత్యాగము ప్రపంచము దేహము, మనస్సు ఇత్యాది సమస్తదృశ్య వస్తువులయొక్క సంగమును పరిత్యజించి మోక్షరూపుడగు భగవంతుని ఆత్మవస్తువును ఒక్కదానిని శరణు పొందవలెను. దృశ్యవస్తువు సంబంధమైన భావన త్యజించిన దృక్ వస్తువగు ఆత్మగనే శేషించును. అదియే మోక్షస్థితి. ఈప్రకారముగా సన్న్యాసమువలన త్యాగము వలన మోక్షము లభించునని బోధింప బడిన అధ్యాయమగుటచే దీనికి మోక్షసంన్యాసయోగమని పేరు వచ్చినది.

**అర్జున ఉవాచ॥** బావా! సంన్యాసమననేమి? త్యాగమననేమి? వాటిస్వరూపమును తెలియజేయుము.

**శ్రీభగవానువాచ** **॥పాట॥**

స్వర్గాపేక్ష కామ్యకర్మములు వదులుటయే సన్న్యాసమనిరి
సమస్త కర్మముల ఫలమును వదులుటయే త్యాగమనిరి పార్థా
బంధదోషమును కర్మలు కల్గించు వదలమనుచు పండితులంటారు
యజ్ఞము దానము తపస్సులు వదులుట తగదని కొందరనుచు
నానిశ్చయంబును పార్థా చెప్పెదను త్యాగము మూడువిధాలయ్యా
యజ్ఞము దానము తపస్సులు వదలరాదు పార్థా
ఫలవ్యామోహములేక చేయుట మంచిదయ్యా పార్థా
దానతపస్సులు సంగరహితమై నిష్కామముగా నాచరించవలయు
శాస్త్రము చెప్పిన నియమిత కర్మలు వదలరాదు పార్థా
మూఢత్వముతో వదిలినవారు తామసత్యాగులయ్యా
సోమరితనముచే కర్మలు వదిలిన రాజసత్యాగమయ్యా
ఇట్టి త్యాగమునకు ఫలితములేదు పార్థా వినుమయ్యా
సాత్త్వికులు శాస్త్రసమ్మత కర్మలు చేతురయ్యా

సాత్వికులు కర్మలయందు అభిమానంబు అర్జునా నుంచరయ్యా
దేహధారికి కర్మలు వదులుట సాధ్యపడదు పార్థా
కర్మలుచేయుచు కర్మఫలము త్యజించువాడు నిజమైనత్యాగి
పుణ్యము పాపము మిశ్రమ మనెడి మూడు కర్మలు పార్థా
మరణానంతరము కర్మఫలములు పార్థావినుమయ్యా
కర్మఫలంబు లుబ్ధులైన సంసారులబట్టి వేధించునయ్యా
కర్మఫలత్యాగముచేసిన త్యాగులను కర్మఫలములు అంటలేవు
కర్మలన్నింటికి సిద్ధికలుగుటకు కారణంబులు ఐదు యుండునయ్యా
దేహము కర్త ఇంద్రియంబులు ఇంద్రసుత వినుమా
ఇంద్రియ వ్యాపారంబులు దేవతాశక్తులు దేవేంద్రసుత వినుమా
శరీరంబుతో వాక్కు మనస్సుతో పాండవమధ్యముడా
మనుష్యులుచేసే కర్మలన్నింటికి ఐదు కారణంబులయ్యా
తానే వీటికి కర్తయనును అజ్ఞానిపార్థా
నేనను భావన ఎవ్వనికిలేదో వాడుబుద్ధి మంతుడయ్యా
జ్ఞానము జ్ఞేయము పరజ్ఞాతయు కర్మమునందు ప్రేరేపించునయ్యా
కరణము కర్మ కర్త మూడును కర్మనిర్వాహణ ఆశ్రయంబులయ్యా

మా॥ అర్జునా జ్ఞానము మూడు విధములు. అందు 1. భిన్నభిన్నములై తోచెడి యావత్తు చరాచర పదార్థములందు నశించని ఒకేవస్తువు అఖండముగా నున్నదని గ్రహించెడి జ్ఞానము సాత్త్విక జ్ఞానము. బాహ్యభేదముతో సమస్తచరాచర భూతములందు అత్యంభిన్నభిన్నమై యున్నదని భావించుట రాజసజ్ఞానము. అంధగజన్యాయము కూపమండూక న్యాయము (ఒకవస్తువును పట్టుకొని దానియందే ఆసక్తి కలిగి తనవస్తువే సమస్తము అనుకొనెడి యుక్తి విరుద్ధము అసంబంధమును సంకుచిత జ్ఞానమును తామసజ్ఞానము అందురు. అర్జునా కర్మము జ్ఞానము కర్త బుద్ధి సుఖము ధైర్యము ఇవి అన్నియు మూడు విధములుగా యుండును చెప్పెద వినుము.

శ్రీభగవానువాచ ॥ పాట॥

శాస్త్ర సమ్మతంబై సాత్త్విక కర్మ సవ్యసాచి యుండు
సాత్త్విక కర్మ ఫలాపేక్షయు అభిమానంబు అర్జున ఉండదయ్యా
సంగరహితమై రాగద్వేషములేక చేతురు సాత్త్విక కర్మ

ఫలాశతోడ అహంకారముతో చేసెడికర్మ రాజసంబు పార్థా
ముందువెనుక కష్టము నష్టము అలోచింపరయ్యా
అవివేకముతో మూర్ఖుడైచేయును తామసకర్మలయ్యా
ఆత్మశక్తియు విచారింపక చేసెడి కర్మలు తామసంబు పార్థా
నేను కర్తనను, భావము అర్జునా ఎంచరు సాత్విక కర్తయ్యా
ధైర్యంబుకలిగి సంతోషంబుగా పనులు చేతురు సాత్విక కర్తయ్యా
ఫలాశపరుడు పరపీడితుడు రాజసకర్తయ్యా
హింసస్వభావి మలినలోలుడు రాజసకర్తయ్యా
దురాభిమాని మోసగాడ యా సోమరిపోతు తామసకర్తయ్యా
కాలయాపన చేయుచుందురు తామసాకర్తలయ్యా
ధర్మ అధర్మము, బంధము, మోక్షము ఎరిగెడి బుద్ధిసాత్వికా బుద్ధి
చేయదగినవి చేయరానివి తెలిసిచేయునది సాత్విక బుద్ధి
ధర్మ అధర్మ ప్రతిష్ఠలేదని సవాలేసెడి రాజసబుద్ధయ్యా
చెడుతలంపులు, అధర్మపనులు చేయును రాజసబుద్ధయ్యా
మోహంబనే కారుచీకట్లో మునిగియుండును రాజసబుద్ధయ్యా
అన్నివిషయాలు విరుద్ధంబుగా తోచెడిబుదిద్ధ తామసంబు పార్థా

వ॥ అర్జునా! ఇంద్రియ ప్రాణ మనోవ్యాపారములను చెల్లాచెదురుకానీయక యోగసాధనచే ఒకేకట్టడిలో పెట్టగలిగిన పట్టుదలను సాత్విక ధృతి అందురు. ఫలాశక్తితో కూడి ధర్మార్థకామములను మిగుల ఆసక్తితో ననుష్టించుచుండునో అయ్యది రాజసధృతి అనబడును. మాటిమాటికి స్వప్న భయ శోక విషాదసదములకుయఅయగుచుకూడా తనపట్టుదలను విడవడు దానిని తామస ధృతి అందురు. గుణబేదములను బట్టి మూడు విధాలు సుఖమును కలుగును.

1) ఆరంభమున విషమువలె తోచి రానురాను అమృతప్రాయముగా నుండునది అగుసుఖము సాత్వికము.
2) ఇంద్రియములు విషయములతో కలిసినప్పుడు కల్గునవి మొదట అమృతము తరువాత విషమువలెనుండు సుఖము రాజసుఖము అనబడును.
3) ఆదియు, అంత్యమందును ఆత్మకు వ్యామోహకరమైన నిద్ర, సోమరితనము, భ్రాంతి వలన చేకూర్చును తామస సుఖము

సాత్త్వికసుఖము నిర్మలబుద్ధినుండి జనించును. కావున అధ్యాత్మిక సాధనలు గావించునప్పుడు కలుగు కష్టములకు జంకక భయపడక భగవంతునిపై పూర్ణవిశ్వాసముంచి సాధనను ధైర్యముతో కొనసాగించి బుద్ధియందు విషయదోషములులేకుండా బుద్ధిని నిర్మలముగా గావించవలయును. అప్పుడు ఆత్మసుఖము అతనికి అనుభూతము కాగలదు. అదియే మోక్షము.

శ్రీభగవానువాచ ॥ పాట॥

ప్రకృతినుండి మూడుగుణంబులు పార్థాపుట్టెనయ్యా
త్రిగుణంబులకు చెందని ప్రాణియు పార్థా లేదయ్యా
గుణకర్మంబుల అనుసరించియే అర్జునా వినుమయ్యా
బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులుగా పరిగణించినయ్యా
శమము, దమము, తపస్సు, శౌచము సవ్యసాచి వినుమా
సత్యము జ్ఞానము, విజ్ఞానంబు, బ్రాహ్మణకర్మలయ్యా
బ్రాహ్మణకర్మలు బ్రాహ్మణులకు ప్రకృతి స్వభావమయ్యా
శౌర్యము, పరాక్రమము, ధైర్యము, దక్షత ధనుంజయ వినుమా
వెనుదీయక రణరంగశూరత్వము పార్థావినుమయ్యా
దానశక్తి, పరిపాలన దక్షత క్షత్రియకర్మలు పార్థా వినుమయ్యా
వ్యవసాయంబు, పశుపోషణ, వ్యాపారంబు వైశ్యకర్మలయ్యా
సేవచేయుట శూద్రజాతికి పరమధర్మము శూద్రకర్మలయ్యా
స్వధర్మంబుచే ఉత్తమగతిని పొందగలరు పార్థా వినుమయ్యా
భూతములనెల్ల సృష్టించి పోషించును సర్వేశ్వరుడయ్యా
సర్వేశ్వరుని ఆరాధించిన మనుష్యుడు సిద్ధిని పొందునయ్యా
స్వధర్మంబు అనుసరించుట ఉత్తమమైనది సవ్యసాచి వినుమా
స్వధర్మంబు దోషయుక్తమైనను వదలరాదు పార్థా
అగ్నియందున పొగవలెను ప్రతికర్మయందున దోషముండునయ్యా

మా॥ అర్జునా! అంత:కరణమును జయించినవాడు ఇచ్ఛ లేనివాడు కర్మఫలమును కర్తృత్వభావనను వదిలినవాడు బ్రహ్మమును ఏవిధముగా పొందగలుగుచున్నాడో అట్టిశ్రేష్ఠమగు జ్ఞానమును సంక్షేపముగా చెప్పెదను వినుము. మోక్షప్రాప్తికి సాధనంబులు చెప్పుచున్నాను వినుము.

శ్రీభగవానువాచ ॥ పాట॥

మోక్షప్రాప్తికి సాధనంబులు చెప్పెద వినుమయ్యా
బుద్ధిని నిర్మలంబుగ నొనర్చుకొనుము సవ్యసాచినీవు
నిర్మల మనస్సుతో ఇంద్రియంబుల నిగ్రహించుపార్థా
శబ్ద స్పర్శలు రాగాది విషయములు పూర్తిగా త్యజించుపార్థా
మితాహారము, మితనిద్రయు కలిగయుండు పార్థా
ఏకాంతవాసివై ఏకాంతస్థలమును నాశ్రయించుపార్థా
శరీరంబును వాక్కును మనస్సును నిగ్రహించుపార్థా
నిరంతరము ధ్యానయోగము చేయవలెను పార్థా
వైరాగ్యమును ఆశ్రయించుము అహంకారము వదులు
దర్పము కామము క్రోధంబులు సవ్యసాచి వినుమా
దుష్టకార్యములు పరిగ్రహము వదిలివేయుమయ్యా

మా॥ అర్జునా! శాంతచిత్తుడై బ్రహ్మరూపమును పొందిన మహనీయులు ప్రవర్తించు మార్గమును తెలుపుచున్నాను వినుము.

శ్రీభగవానువాచ ॥ పాట॥

బ్రహ్మరూపమును పొందిన యోగుల మార్గము తెల్పెదను
శాంత చిత్తుడై నిర్మలంబుగ సవ్యసాచి యుండు
దేనిని కోరడు దు:ఖము పొందడు పార్థా వినుమయ్యా
సర్వభూతదయ సమత్వభావము కలిగియుందురయ్యా
పరమాత్మయందు అనన్యభక్తిని కల్గియుందురయ్యా
భక్తిచేతను భగవంతునిలో ప్రవేశము దొరుకునయ్యాపార్థా
భక్తిచే జ్ఞానము జ్ఞానముచేత మోక్షము కల్గునయ్యా

మా॥ అర్జునా! భక్తిచేత నాస్వరూప ప్రభావములను వాస్తవజ్ఞానముతో తెలుసుకొనుచున్నాడు. నన్నేదిక్కుగా నమ్మి అన్ని వ్యవహారములను చేయుచు నాభక్తుడు నాఅనుగ్రహమువలన శాశ్వత మోక్షము పొందుచున్నాడు. అర్జునా హృదయపూర్వకముగా అన్ని పనులను నాకు సమర్పించి బుద్ధియోగమును అవలంబించినవాడై నన్ను శరణుపొందుము. నాదయవలన సమస్త సంకల్పములనుండి పారాంగతుడవు కాగలవు.

అర్జునా అహంకారమున నేను చెప్పిన ధర్మములు అనుసరించక పోతివేని చెడిపోయెదవు. యుద్ధముచేయనని తలంచెదవేమో! అర్జునా! నీనిశ్చయము వృధాకాగలదు. నీక్షత్రియ స్వభావము నీతో యుద్ధము చేయింపగలదు. పుట్టుకతో వచ్చిన సంస్కారమునకు లొంగి నిర్బంధముగానైనా యుద్ధముచేసి తీరెదవు.

శ్రీభగవానువాచ || పాట||

సర్వభూతములను సర్వేశ్వరుడు మాయశక్తితో ఆడించునయ్యా
సకలజీవుల హృదయంబందున సర్వేశ్వరుడుండు నయ్యా
పరమాత్మస్థానము పరమశాంతిని పార్థా యిచ్చునయ్యా
సర్వేశ్వరుని సర్వవిధముల శరణువేడుమయ్యా
పరమేశ్వరుని అనుగ్రహంబుచే పరమశాంతిని పొందెదవు
పరమేశ్వరుని కృపచే శాశ్వత స్థానము పార్థా పడయగలవు
పరమగోప్యమగు జ్ఞానము చెప్పితి సవ్యసాచి నీవు
స్మరణచేసియు నచ్చినరీతిగా నీవు చేయుమయ్యా
గీతను చెప్పితి, తోచినరీతిగా సవ్యసాచి చేయుము
మిగుల ఇష్టుడువు మిత్రుడవగుటచే పాండవమధ్యముడా
అతిరహస్యమైనది ఉత్తమమైనది ఒక్కమాట వినుమయ్యా
నాయందే మనస్సుంచు నన్నేపూజించు నాకుభక్తుడగుము
ప్రియుడవైతివి ప్రతిజ్ఞచేసి చెప్పెదవినుమయ్యా
అన్నిధర్మములు కట్టిపెట్టి యు నన్ను శరణు పొందుము
పాపమునుండి ఉద్ధరించెదను పార్థా వినుమయ్యా
శోకంబు వలదు పాపమునుండి ఉద్ధరించెదనయ్యా
తపశ్శీలుడు కానివానికి గీతను చెప్పతగదు పార్థా
భక్తిభావము లేనివానికి అసూయపరునకు గీతచెప్పరాదు
భగవంతుని నిందించువానికి భగవద్గీత చెప్పరాదుపార్థా
వినుటకు యిష్టములేక శ్రద్ధలేనివానికి గీతచెప్పరాదు
సాదు దూషణలు చేయువారికి గీతచెప్పరాదు
పరమగోప్యమగు గీతాజ్ఞానమును నాభక్తులకు అందజేయువాడు

నాకుపరమ భక్తుడై నిశ్చయంబుగా నన్ను పొందగలడు
గీతాజ్ఞానమును వ్యాప్తిచేయువాడు నాకుప్రేమాస్పదుడయ్యా
మనధర్మపూర్వక సంవాదమును భక్తితో చదివినను
నన్ను జ్ఞానయజ్ఞముతో పూజించువాడై నన్ను చేరగలడుపార్థా
శ్రద్ధతోడయు అసూయలేక గీతాశాస్త్రము చదువువాడు పార్థా
ఏకాగ్ర మనస్సుతో గీతాశాస్త్రమును విన్నవాడు పార్థా
పాపరహితులై పుణ్యవంతులు పరమపదంబు చేరగలరు పార్థా
గీతాజ్ఞానము ఏకాగ్రచిత్తముతో అర్జునా వింటివిగదా
నీఅజ్ఞానమోహము తొలగెనా? లేదా? నిజముచెప్పుమయ్యా
అని అడిగిన హరితో ఇట్లనియె అర్జునుండు

**అర్జున ఉవాచ** ॥ పాట॥

ఓ పురుషోత్తమా! పుండరీకాక్ష వందనంబునీకు
నీదయవలన నామోహము తొలగి జ్ఞానము కలిగెనయ్యా
నాసందేహములు నీదయవలన తొలగిపోయెనయ్యా
జ్ఞానముకలిగెను తలదాల్చెదను నీఆజ్ఞ మేరకు
తలపైబరువును దింపినట్లుగా అచ్యుతుని జూచి
శిరమును వంచి వందనంబు ఓవాసు దేవా నీకు
శరణంటి నేను నీకు శిష్యుడై నీదు ఆజ్ఞ మేర
గాండీవంబుకు బాణంబు సంధించి అర్జునుండు

**సంజయ ఉవాచ** ॥ పాట॥

రాజరాజ మహారాజా కౌరవరాజా వినుమయ్యా
శ్రీకృష్ణార్జున సంవాదంబును అద్భుతంబుగా వింటినయ్యా నేను
యోగేశ్వరుడు శ్రీకృష్ణుడు చెప్పుచుండగా వింటినయ్యా నేను
వ్యాసదేవుని కృపచే వింటిని భగవద్గీతనయ్యా
పురుషోత్తముడు అర్జునుడు ఎచ్చట యుండగలరో రాజా
యుండుచోటునే లక్ష్మియు విజయము చేకూరునయ్యా

శ్రీకృష్ణునితో ధనుర్ధారియై పార్థుడుండుచోట
నరనారాయణులుండుచోటను విజయమునీతి వెలసియుండునయ్యా
మోక్షసన్యాస యోగంబును అచ్యుతుండు పలికె
అనుచు సంజయుడు ధృతరాష్ట్రునితో వినయమొప్ప పలికె
రాజరాజ మహారాజా కౌరవరాజా వినుమయ్యా

**శ్లో॥ యత్ర యోగేశ్వర: కృష్ణో యత్ర పార్థో దనుర్ధర: ।**
**తత్ర శ్రీర్విజయో భూతి: ధ్రువానీతిర్మ తిర్మమ ॥**

**హా॥ మా॥** హమ్మయ్యో ఇప్పటికి లేచావా అర్జునుడు యుద్ధానికి ఇంకా యుద్ధము గురించి చెప్పనక్కరలేదు. భగవద్గీత విన్నా భజయించినా పారాయణము చేసినా సర్వపాపాలు పటాపంచలైపోతాయి అన్నావుగదా? ఇందుకు నిదర్శనము ఏమైనా పురాణాలున్నాయా?
**క॥మా॥** ఉన్నాయి. శ్రీభూదేవి మహావిష్ణువును గీతను గురించి అడిగినది. అందులకు మహావిష్ణువు భూదేవితో గీతామహత్యము చెప్పాడు. ఆకథ చెప్తాను వినుము.
భగవద్గీత పారాయణముచేసి తరువాత తప్పనిసరిగా గీతామహాత్యము చదవవలయును. అట్లు చదవక పోయినచో భగవద్గీత పారాయణము చేసినదీ వ్యర్థమగును. భగవద్గీత వినెడివారు, చెప్పెడివారు గీతామహత్యము తప్పనిసరిగా పారాయణము చేయవలయును.

**అందరి పాదపద్మములకు వందనములు**

గీతను బోధించిన శ్రీకృష్ణ పరమాత్మకు వందనములు
గీతకు నిమిత్తమాత్రుడైన అర్జుననకు వందనములు
గీతను చందోబద్ధమొనర్చి ప్రకటించిన శ్రీవేదవ్యాస మహర్షికి వందనములు
గీతను లిఖించిన శ్రీవిఘ్నేశ్వరునికి వందనములు
గీతను ఓంప్రథముగా ప్రచారమొనర్చిన సంజయునకు వందనములు

ఓం తత్సత్ శ్రీకృష్ణార్పణమస్తు

ఓమ్

# శ్రీగీతామహాత్మ్యము

ధరోవాచ ॥ పాట॥

భూదేవిటుల ప్రశ్నించెను యామహావిష్ణువుతోడా
ఓవిశ్వేశ్వరా! విష్ణుదేవా! ఓ అదిదేవా వినుమా
ప్రారబ్ధంబుంను అనుభవించెడి పామరునికి భక్తియెట్లు కలుగు
ప్రారబ్ధంబును అనుభవించెడి పామరునికి ముక్తి ఎట్లు కలుగు

శ్రీభగవానువాచ ॥పాట॥

భువనేశ్వరుడు భూదేవితో యిట్లుపల్కె నయ్యా
ప్రారబ్ధవివశుడు గీతను విడువక అభ్యసించెనేని
కర్మబంధములు అంటబడవు ముక్తుడగును దేవీ
గీతాభ్యాసి ప్రపంచమందు సుఖముబొందు భూదేవీ
తామరాకును నీరుఅంటదు గీతాభ్యాసికి పాపమంటదోయి
గీతాజ్ఞానముగల వానికి మహాపాపములు అంటవు భూదేవీ
గీతాగ్రంధము ఉన్నచోట పారాయణము జరుగుచోట దేవీ
ప్రయాగ మొదలగు సకల తీర్థములు వెలసి యుండగలవు
గీతా గోష్ఠి జరుగుచోట దేవఋషులు యోగులుందురు దేవీ
గీతాశ్రవణము జరుగుచోటను భూదేవి వినుమా
గీతాయజ్ఞము జరుపుచోట గోపికా నారద, భక్తులుంద్రు దేవీ
తప్పక యుందును గీతాపఠనము జరుగుచోటనేను
గీతయే నాకు ఉత్తమ గృహము భూదేవి వినుమా
గీతను నేను ఆశ్రయించుకొని యుందును భూదేవి
గీత నాశ్రయించియు మూడు లోకములు పాలించెద దేవి
భగవద్గీత ఉండు గృహము ఉత్తమ గృహము దేవీ వినుమా
భగవద్గీత బ్రహ్మరూపము ప్రణవస్వరూపము భూదేవి వినుమా
భగవద్గీత నాశరహితము నిర్మలమైనది భూదేవి వినుమా
వేదసారమగు తత్వశాస్త్రమును అచ్యుతుండు అర్జునకు తెల్పె
గీతను ఆశ్రయించిన తత్వజ్ఞానము కలుగును భూదేవి
నిశ్చలమైన చిత్తముతో ఈగీతను పూర్తిగా చదివినను
జ్ఞానసిద్ధిని మోక్షము పొందును భూదేవి వినుమా

భగవద్గీతను పూర్తిగా చదవలేని వారు భూదేవి వినుమా
అధ్యాయంబులు 9 చదివిన స్వర్ణదాన గోదాన ఫలముకలుగును
అధ్యాయంబులు 6 చదివిన గంగాస్నాన ఫలితము కలుగును
అధ్యాయంబులు 3 చదివిన సోమయాగ ఫలితము కలుగును
అధ్యాయంబులు నిత్యము భక్తితో 1 చదివినను భూదేవి వినుమా
రుద్రలోకమున రుద్రగణంబై చిరకాలముండు
అధ్యాయంబులో నాల్గవభాగము అతివరో చదివినను
మన్వంతర కాలము మనుష్యజన్మము మగువరో జన్మించు
గీతాశ్లోకములు పదో, ఐదో, నాలుగో, రెండో పఠియించిన దేవీ
రెండో, ఒకటో నిత్యము భక్తితో చదివిన భూదేవి వినుమా
చంద్రలోకమున వశించును దేవత్వంబు పదయును భూదేవి
గీతను కలవరించుచు మరణించినను సద్గతి లభించు
పాపియైనను గీతాశ్రవణము చేసిన భూదేవీ వినుమా
వైకుంఠంబున విష్ణుదేవునితో సుఖించుదేవీ
గీతార్థమును అనుసంధానము చేయువాడు దేవీ
సత్ కర్మంబులు ఆచరించియు జీవన్ముక్తుడగును దేవీ
గీతార్థమును అనన్యచింతనతో చేయువాడు దేవీ
జీవన్ముక్తుడై దేహము వీడి చేరుస్వర్గమునకు
జనకాది రాజులు గీతను పఠించి పాపరహితులైరి
గీతను చదివిన భక్తులందరు పరమపదవిని పొందుదురుదేవీ
గీతను చదివియు మహత్యంబును మరిచి చదవకున్నను
పారాయణము వ్యర్థమగును శ్రమయే మిగులగలదు
గీతను చదివియు మహత్త్యంబును చదివిన మోక్షమార్గమేగు
మహావిష్ణువు గీతా మహాత్యము భూమాతకు చెప్పెనయ్యా

హా॥ మా॥ ఐతే భగవద్గీతను చెప్పినందులకు, విన్నందుకు, భక్తులకందరికి మనకు అందరకు పాపాలన్నీ పటాపంచలైనాయి. మనమందరము కలిసి జగద్గురువైన శ్రీకృష్ణపరమాత్మకు మంగళహారతులిద్దాము.

**ఓమ్ తత్ సత్ శ్రీకృష్ణార్పణమస్తు**

# ఓమ్
# శాంతి మంత్రములు

**ఓమ్॥** అసతోమా సద్గమయ।
తమసోమా జ్యోతిర్గమయ॥
మృత్యోర్మా అమృతంగమయ॥

**ఓమ్॥** సహనావవతు। సహనౌభునక్తు।
సహవీర్యం కరవావహై।
తేజస్వినావధీతమస్తు।
మావిద్విషావహై॥

**ఓమ్॥** పూర్ణమద: పూర్ణమిదం।
పూర్ణాత్పూర్ణ ముదచ్యతే।
పూర్ణస్యపూర్ణ మాదాయ।
పూర్ణమేవావ శిష్యతే॥
ఓమ్ సర్వేషాం శుభం భవతు
ఓమ్ శాంతిర్భవతు
ఓమ్ సర్వేషాం పూర్ణం భవతు
ఓమ్ శాంతి శ్శాంతి శ్శాంతి:
శంభో శివ శివ, శంభోశివ శివ, శంభో శివ శివ
నారాయణ, నారాయణ, నారాయణ
హరి: ఓమ్ తత్ సత్

శ్రీకృష్ణార్పణమస్తు

# ఓమ్
# మంగళహారతులు

ఓమ్॥ మంగళం గురుదేవాయ।
మహనీయ గుణాత్మనే॥
సర్వలోక శరణ్యాయ।
సాధు రూపాయ మంగళమ్
మంగళం శ్రీకురుక్షేత్ర ।
రణక్షోణి విహారిణే।
పార్థసారధి రూపాయ।
గీతాచార్యాయ మంగళమ్॥
మంగళం కోసలేంద్రాయ
మహనీయ గుణాత్మనే
చక్రవర్తితనూజాయ।
సార్వభౌమాయ మంగళమ్॥
మంగళం శ్రీవెంకటేశాయ।
సార్వభౌమాయ మంగళమ్॥
సత్యమతము స్థిరప్రతిష్ఠనొందునుగాక।
ధర్మమతము ఉద్ధరింపబడునుగాక
స్వాతంత్ర్యమతము జయించునుగాక
ఋషిమతము వర్ధిల్లునుగాక
జై శ్రీకృష్ణ పరమాత్మకే
జైగీతామాతాకీ
జై భక్తమండలికీ॥
జై నమ: పార్వతీపతయే।
హరహరమహాదేవ శంభో॥
హరి ఓమ్ తత్సత్
శ్రీకృష్ణార్పణమస్తు



ధర్మో రక్షతి రక్షితః